ప్రజాశక్తి
విజయనగరం
గురువారం
జనవరి 4
2018
పేజీలు 12



సముద్రంలో నెలకొన్న ఆటుపోట్లతో భోగాపురం సమీపంలోని తీర ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. సముద్రం ఉప్పొంగి సుమారు 70 మీటర్లుకు పైగా ముందుకు రావడంతో పలు ఇళ్లు కూలిపోయాయి. తీరం కోతకు గురైంది. మత్స్యకారుల సామాగ్రి కొట్టుకుపోయింది. మంగళ, బుధవారాల్లో ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఈ పరిణామం ఇటు తీరంలోను, అటు జిల్లాలోనూ కలకలం సృష్టించింది. ఎన్నడూ లేనిది ఇలాంటి పరిస్థితి రావడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. (వివరాలు సెంటర్ స్ప్రెడ్‌లో)

ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

రేపు బొబ్బిలి రాక ● బహిరంగ సభ

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సుజయ్‌కృష్ణ, కలెక్టర్, ఎస్‌పి


రాజా కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి-బొబ్బిలి

జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 5న బొబ్బిలిలోని ఆర్‌ఎస్‌ఆర్‌కె కళాశాలలో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. ఆరోజు విశాఖ జిల్లా పర్యటన అనంతరం మధ్యాహ్నం 2గంటలకు బహిరంగసభలో పాల్గొంటారు. ఈనేపథ్యంలో కళాశాల మైదానాన్ని, హెలీప్యాడ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మంత్రి ఆర్‌విఎస్‌కె రంగారావు, కలెక్టర్ వివేక్ యాదవ్, ఎస్‌పి జి.పాలరాజు జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహనం 2గంటలకు ముఖ్యమంత్రి సభాస్థలికి చేరుకొని 5గంటల వరకు జన్మభూమి కార్యక్రమంలో మిగతా 4లో



నాణ్యత లేని 'చంద్రన్న' కానుకలు

కంపుకొడుతున్న సరుకులు కాలువలో పారబోత

బొబ్బిలి పట్టణంలోని తారకరామ కాలనీలో చంద్రన్న సరుకులను కాలువలో పారబోస్తున్న మహిళలు


4 లో


4 లో

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వల్లూరికి సిల్వర్ మెడల్


సురేష్ పాఠశాల యాజమాన్యం అరెస్టు

వివరాలు మెయిన్ పేజీలో


లోపలి పేజీల్లో

పూసపాటిరేగ మండలం గుంపాంలో టిడిపి జిల్లా అధ్యక్షుడిని నిలదీస్తున్న ప్రజలు

అడుగడుగునా నిలదీతలు



పిహెచ్‌సిలో 12 రకాల సేవలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించే 12 రకాల వైద్య సేవలను వినియోగించుకోవాలని కొట్టాం పిహెచ్‌సి వైద్యాధికారి మోపాడ జగదీశ్ కోరారు. మండలంలోని శివరామరాజుపేట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆరోగ్యం - ఆనందం అనే అంశంపై ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంవివై పథకాన్ని గర్భిణులు వినియోగించుకోవాలన్నారు. ఎంపిపి రెడ్డి వెంకన్న మాట్లాడుతూ 22 మంది రైతులకు రుణ విమోచన బాండ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గణపతి, సర్పంచ్ కె.కుమారి, ఎంపిటిసి జె.మన్మథరావు, కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కె.రామకోటి, టిడిపి నాయకులు కె.శ్రీనివాసు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రిభాయికి నివాళి

ప్రజాశక్తి-దత్తిరాజేరు

మండలంలో బుధవారం సావిత్రిభాయి పూలే జయంతిని మరడాం, దత్తి ఉన్నత పాఠశాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిభాయి చిత్రపటానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావాడ భాస్కరరావు, ఎం.ఎ.గుప్త పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, షహీనా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం : సమ సమాజ స్థాపనకు పోరాడిన మహిళా శిరోమణి సావిత్రిభాయి పూలే అని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జీ అన్నారు. సావిత్రిభాయి జయంతిని పురస్కరించుకుని ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గీతాంజలి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఛాందసవాదుల దూషణలు, వేధింపులను నిర్భయంగా ఎదుర్కొని, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహిళా లోకానికి మార్గదర్శకంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో తొలుత క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్, తెలుగునాడు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షురాలు కె విమలారాణితో కలిసి సావిత్రిభాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాబ్జీని ఘనంగా సత్కరించారు. పూలే జీవిత విశేషాలపై ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎ.శ్రీనివాసరావు, ఎలయన్స్ క్లబ్ అధ్యక్షులు పిన్నింటి సూర్యనారాయణ, మహిళాక్లబ్ అధ్యక్షురాలు ఎం.సుభద్రాదేవి, శుభకర సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పులిపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి ప్రచారం

ప్రజాశక్తి-కొత్తవలస

ఈ నెల 9, 10వ తేదీల్లో పార్వతీపురంలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు దేగల అప్పలరాజు ఆధ్వర్యాన బుధవారం కొత్తవలస జంక్షన్‌లో ప్రచారం చేపట్టారు. ప్రజా, రైతు, కార్మిక, మహిళా సమస్యలపై మహాసభల్లో చర్చించి, భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొందిస్తామని ఆయన తెలిపారు. మహాసభలకు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, నాయకులు ఎన్.చినబాబు పాల్గొన్నారు.


పెచ్చులూడిన శ్లాబ్


రేకులు ఎగిరిపోయిన ఎస్‌సి వసతిగృహంలో వంటగది

సంక్షోభంలో 'సంక్షేమ'ం

- సమస్యల నిలయంగా వసతిగృహాలు
- శిథిలావస్థలో భవనాలు
- నిర్వహణ ఖర్చును విడుదల చేయని ప్రభుత్వం

సంక్షేమ వసతిగృహాలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. సమస్యలకు నిలయంగా మారాయి. ఇరుకిరుకు అద్దె భవనాలు, శిథిలావస్థకు చేరిన గదుల్లో బితుకుబితుకుమంటూ విద్యార్థులు నెట్టుకొస్తున్నారు. మరమ్మతులను ప్రభుత్వం పట్టించుకోవడం మానేసింది. చివరికి వసతిగృహాల నిర్వహణ నిధులనూ విడుదల చేయని పరిస్థితి నెలకొంది.

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

జిల్లాలో బిసి వసతిగృహాలు కళాశాల, పాఠశాలలకు సంబంధించి 44 ఉన్నాయి. ఎస్‌సి కళాశాలల వసతిగృహాలు 18, పాఠశాలలకు సంబంధించి హాస్టళ్లు 18 ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా! అని ఇవన్నీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నాయి. బిసి కళాశాల వసతిగృహాలు అధికంగా అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. బిసి హాస్టళ్లలో ప్రభుత్వ భవనాలు 19 పాఠశాల విద్యార్థులకు చెందినవే. కళాశాల వసతిగృహాలు 18 అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మరోవైపు ఎస్‌సి హాస్టళ్లను అద్దె భవనాల్లో నడుపుతున్నారు. బిసి వసతిగృహాల్లో కళాశాల విద్యార్థులు 1500 మంది, పాఠశాల విద్యార్థులు ఐదు వేల మంది వరకు ఉన్నారు. ఎస్‌సి వసతి గృహాల్లో కళాశాల విద్యార్థులు 980 మంది, పాఠశాల విద్యార్థులు 1200 మంది వరకు ఉన్నారు. వీరంతా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులే. ఇటువంటి విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు భోజన సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన సంక్షేమ వసతిగృహాలు నేడు సంక్షోభంలో, సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. ఎక్కువ భాగం అద్దె భవనాల్లో ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య ఎక్కువ వసతి తక్కువ కావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా హాస్టల్ అనే సరికి ప్రయివేటు వ్యక్తులు అద్దెకు భవనాలు ఇచ్చేందుకు కూడా ముందుకు రావడం లేదు. ప్రభుత్వం నిర్మించిన భవనాలకు కూడా నిర్వహణ ఖర్చు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల పాడుబడిన భవనాలు మాదిరిగా కనిపిస్తున్నాయి. కనీసం సున్నం వేసుకోవడానికి, రోజు వారీ మరుగుదొడ్లను శుభ్రం చేయించుకునేందుకు, హాస్టల్ నిర్వహణకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా మంజూరు చేయడం లేదు. దీంతో వసతిగృహాలు శిథిలావస్థకు చేరి, ఎప్పుడు కూలిపోతాయోనని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే నిర్వహణ ఖర్చులు విడుదల చేయాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హాస్టళ్లను పెంచి, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సిబ్బందిని నియమించాలని, కొత్తగా భవనాలు

బిసి హాస్టళ్లలో సమస్యలు

- నెలల తరబడి హాస్టళ్లకు బిల్లులు మంజూరు కావడం లేదు.
- నిర్వహణ ఖర్చులు ఏడాదికి రూ.మూడు వేల లోపు ఇస్తున్నారు. వీటితోనే లైట్లు, మరుగుదొడ్ల క్లీనింగ్‌కు బ్లీచింగ్ వంటి వాటికి, చీపుర్లకు ఖర్చు చేయాలి. నిర్వహణ ఖర్చులు వార్డెన్లకు భారంగా మారాయి.
- మూడు హాస్టళ్లు మినహా మిగతావన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి.
- మరమ్మతులకూ నిధులు మంజూరు చేయడం లేదు.
- ఐదేళ్లగా విద్యార్థులకు ట్రంకు పెట్టెలు మంజూరు కాలేదు.
- బిసి విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా హాస్టల్స్ ఏర్పాటు చేయలేదు. విద్యార్థులు ఎక్కువ.. హాస్టళ్లు తక్కువగా ఉన్నాయి. హాస్టళ్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది.



శిథిలావస్థకు చేరిన భవనం

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల దుస్థితి

- వసతిగృహాల్లో కింది స్థాయి ఉద్యోగులు సరిగా లేరు. హాస్టల్‌కు ముగ్గురు ఉండాలి, కానీ ఒకరు చొప్పున ఉన్నారు.
- హాస్టళ్లకు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం మంజూరు చేయడం లేదు.
- అధిక సంఖ్యలో పురాతన భవనాలే. దాదాపుగా అన్నీ శిథిలావస్థకు చేరాయి.
- ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచకపోవడం వల్ల నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందడం లేదు.
- మూసేసిన హాస్టల్ వార్డెన్లతో నియోజకవర్గాల్లో కళాశాల వసతిగృహాలను ప్రారంభించి, నిర్వహణ చేపడుతున్నారు.
- వసతిగృహాల్లో ప్రధానంగా తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సమస్యలే అధికం.
- మూతపడిన వసతిగృహాల్లో పనిచేసిన అవుట్ సోర్సింగ్ సిబ్బందికి మళ్లీ ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. ఇటువంటి వారు సుమారు 45 మంది ఉన్నారు.

దజిల్లాలో 18 కళాశాలలు, 18 పాఠశాలల విద్యార్థుల వసతిగృహాలు ఉన్నాయి. మూడు సంవత్సరాల క్రితం జిల్లాలో 61 హాస్టళ్లు ఉండేవి. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో కొన్నింటిని మూసేశారు. పాఠశాల వసతిగృహాల్లో కళాశాల హాస్టళ్లను జిల్లాలో నడుపుతున్నారు. విజయనగరం పట్టణంలో ఉన్న నాలుగు హాస్టళ్లు ప్రయివేటు భవనాల్లో ఉన్నాయి. అందులో సమస్యలివీ..

సమస్యల పరిష్కార వేదిక... 'జన్మభూమి'

ఎమ్మెల్యే కె.లలితకుమారి

ప్రజాశక్తి-కొత్తవలస

సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కటి వేదికని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని ముసిరాం, రామలింగాపురం, అప్పన్నపాలెం, నిమ్మలపాలెంలో జన్మభూమి కార్యక్రమం చేపట్టారు. సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా ముసిరాం పాఠశాల ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించారు. బాలికల భరతనాట్యాన్ని తిలకించి, వారిని ఎమ్మెల్యే అభినందించారు. వియ్యంపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాలికల వాలీబాల్ క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి పరిశీలకులు సి.వి.భాస్కర్, జెడ్‌పిటిసి కోళ్ల రమణమ్మ, వైస్ ఎంపిపి రాజన్న, ఎంపిడిఓ పి.నారాయణరావు, టిడిపి మండల అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు పాల్గొన్నారు.


విద్యార్థినులను అభినందిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి


ఒకరి కార్డుపై వేరొకరికి పింఛను

ప్రజాశక్తి - పూసపాటిరేగ

ఒకరి రేషన్ కార్డుపై వేరొక వ్యక్తి పదేళ్లుగా వృద్ధాప్య పింఛన్ అందుకొని అనుభవిస్తున్నాడు. ఇద్దరు పేర్లు ఒకటే కావడంతో ఈ సమస్య నెలకొంది. విషయం తెలిసినా అధికారులు ఏమీ చేయలేక అనర్హుడికే పింఛన్ కొనసాగిస్తున్నారు. అర్హుడైన వ్యక్తికి 60 సంవత్సరాలు నిండడంతో వృద్ధాప్య పింఛన్‌కు దరఖాస్తు చేసేందుకు మీ సేవా కేంద్రానికి వెళ్లాడు. 2008వ సంవత్సరం నుండే మీకు పింఛన్ వస్తుందని మీసేవా కేంద్ర నిర్వాహకులు చెప్పడంతో ఆ వృద్ధుడు అవాక్కయ్యాడు. విషయాన్ని బాధితుడు గ్రామస్తుల వద్దకు తీసుకురావడంతో ఆయన కార్డుపై పింఛన్ అతని పేరుతో ఉన్న వేరొక వ్యక్తికి వెళ్లిపోతుందన్న అసలు విషయం బయటపడింది.

మండల ంలోని పూసపాటిపాలెంకు చెందిన రౌతు అప్పలనాయుడు తండ్రి రామన్న ఉన్నాడు. ఆయనకు ఈ ఏడాదితో 60 సంవత్సరాలు

సమస్య పరిష్కరించాలంటున్న బాధితుడు



ఆధార్ కార్డు, రేషన్ కార్డు చూపిస్తున్న అర్హుడైన అప్పలనాయుడు

నిండుతున్నాయి. ఆయన జన్మభూమిలో వృద్ధాప్య పింఛన్ పెట్టుకోవడానికి సిద్ధపడ్డాడు. ఆయన రేషన్ కార్డు, ఆధార్ కార్డు పట్టుకొని మీ సేవా కేంద్రానికి ఆన్‌లైన్‌కు వెళ్లాడు. ఆన్‌లైన్ చేస్తుండగా ఆయన రేషన్ కార్డుపై అదే గ్రామానికి చెందిన రౌతు అప్పలనాయుడు తండ్రి నర్సింహులు అనే వ్యక్తికి పింఛన్ వెళుతున్నట్లు మీసేవా కేంద్రం నిర్వాహకుడు తెలిపారు. 2008వ సంవత్సరం నుండే పింఛన్ అందుతుందని తెలిపారు. దాంతో ఆయన సర్పంచి రాజబాబు, ఉప సర్పంచి స్వామినాయుడును కలిసి విషయం తెలియజేశాడు.

అనర్హుడికి పింఛను ఎలా మంజూరైంది..?

రౌతు అప్పలనాయుడు తండ్రి నర్సింహులు అనే వ్యక్తి బీమసింగ్ సుగర్స్‌లో ఉద్యోగి. ఉద్యోగ విరమణ అనంతరం ఆయనకు పింఛన్ కూడా వస్తుంది. అలాంటి వ్యక్తికి 2008 నుండి పింఛన్ ఎలా అందుతుందని పలువురు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. గ్రామ కార్యదర్శి, విఆర్ఒకు తెలిసే జరుగుతుందా అన్నది చర్చ.

అధికార్లకు సమాచారం ఉంది..

ఒకే పేరు గల వేరొక వ్యక్తి కార్డుపై అనర్హుడైన అప్పలనాయుడుకు పింఛన్ వస్తుందని ఎమ్డీఒకు చెప్పామని ఉప సర్పంచి రౌతు స్వామినాయుడు చెబుతున్నాడు. ఈ విసయమై ఏడాది క్రితం తెలిసిందన్నారు. ఇప్పుడు మార్చలేమంటూ పింఛన్ కంటూన్యూ చేస్తున్నారని తెలిపాడు. అధికారులు ఇస్తున్నప్పుడు మనమెందుకు ఆపాలంటూ మేము ఊరుకున్నామన్నాడు. మండలంలోని జిల్లాలోని ఇలాంటివి చాలా ఉన్నాయని అధికారులు చెబుతున్నారన్నారు.

ప్రభుత్వ ధనం దుర్వినియోగం

2008వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ సుమారుగా పదేళ్లుగా అనర్హుడైన వ్యక్తి దర్జాగా పింఛన్ అనుభవిస్తున్నాడు. ఇప్పటివరకూ కనీసం రూ.లక్ష పైనే పింఛన్ రూపంలో తీసుకున్నాడు. ఈ నగదు మొత్తం అధికారులు రికవరీ చేస్తారా ...? లేదంటూ వదిలేస్తారా..? అనేక గ్రామంలో చర్చ సాగుతోంది.

రోడ్ల నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

మండలంలోని మంగళాపురం నుంచి పెదఖర్జ జంక్షన్ వరకూ జరిగిన మెటల్ రోడ్డు పనుల్లో నాణ్యతను బుధవారం పిఎయు క్వాలటీ కంట్రోల్ డిఇ ఎ.సంజీవరావు, ఎఇ రాజశేఖర్ పరిశీలించారు. పంచాయతీరాజ్ శాఖలో పిఎయు విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు.

మరుగుదొడ్ల పరిశీలన


ప్రజాశక్తి-మెరకముడిదాం

మండలంలోని 17 పాఠశాలల్లో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ కేంద్ర కమిటీ ఆధ్వర్యాన బుధవారం వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. రెండు టీంలుగా విడిపోయి వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. 57 పాఠశాలల్లో ఈ వ్యక్తిగత మరుగుదొడ్లను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిర్మించింది. కార్యక్రమంలో ఎఇలు, సిఆర్‌పిలు, కేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

రైతుబజార్ ధరలు
(నిన్నటి రేట్లు, కిలోకు)



కూరగాయలు	ధర (రూపాయల్లో)
వంగ (తెలుపు)	26
వంగ (రవ్వ)	30
వంగ (నలుపు)	22
టమాటా దేశవాళి	11
టమాటా హైబ్రిడ్	11
బెండ	37
కాకర	26
బీర	42
క్యాబేజీ	20
పొడుగు చిక్కుడు	26
క్యారెట్	36
దొండ	26
బీట్‌రూట్	32
ఉల్లిపాయలు	39
బంగాళాదుంపలు	8
అల్లం	35
పచ్చిమిర్చి	30
వెల్లుల్లి	38
గోరుచిక్కుడు	22
మునక్కాడలు	65
కాప్సికమ్	40
కీరదోస	23
నక్కదోస	23
కంద	27
చామ	27
ఫ్రెంచ్ బీన్స్	27
పొటల్స్	30
అకాకర	50

'సమస్యల పరిష్కారానికి చర్యలు'

ప్రజాశక్తి-మెరకముడిదాం

సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపిడిఒ ఎ.త్రినాథరావు తెలిపారు. బుధవారం రామయ్యవలసలో ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో ఇఇపిఆర్‌డి గోపాలకృష్ణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : తమ సమస్యలు పరిష్కరించని జన్మభూమి సభలెందుకని అధికారులపై మండలంలోని డమ్మంగి పంచాయతీ ప్రజలు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు బుధవారం మండలంలోని డుమ్మంగిలో తహశీల్దార్ ఎన్‌వి రమణ ఆధ్వర్యాన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రెల్ల పంచాయతీలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహంచారు. తాతముత్తాల నుంచి జీవిస్తున్న తమకు ఇళ్లు నిర్మించుకునేందుకు పొజీషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటూ జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓను, అధికారులను కేదారిపురం గ్రామానికి చెందిన ఎస్‌సి కులస్తులు కోరారు. దనికి ఎంపిడిఒ స్పందిస్తూ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

గుర్ల : జన్మభూమి కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని పాలవలస, పున్నపురెడ్డిపేట, కోటగండ్రేడు, కలవచర్లల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి సరుకులు, జాబ్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లను జెడ్‌పిటిసి సభ్యులు తిరుమలరాజు పద్మిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బి.రవిచంద్ర, డిటి సత్యం, ఎంపిటిసి సభ్యులు పి.సన్యాసినాయుడు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : థామస్‌పేట గ్రామ ప్రజల మరుగుదొడ్ల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు నాయకలు కిలంపల్లి రామారావు డిమాండ్ చేసి నగర పంచాయతీ అధికారులను నిలదీశారు. బుధవారం నగర పంచాయతీ పరిధి థామస్‌పేటలో జన్మభూమి కార్యక్రకాన్ని కమిషనర్ టి.జయరాం ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల సమస్యలపై రామారావు నిలదీశారు. కార్యక్రమంలో సిఐ జి.రాము, మాజీ ర్పంచి బి.నాగేశ్వరరావు, లీలావతి పాల్గొన్నారు.

వికలాంగులకు వైద్య సేవలు

ప్రజాశక్తి-మెరకముడిదాం

మండలంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం ప్రత్యేక అవసరాల గల వికలాంగులకు వైద్య సేవలు అందజేశారు. 10 మందికి వ్యాయామ చికిత్స చేశారు. వీరిని వైద్యులు హిమబిందు పరీక్షించారు. కార్యమ్రకంలో సత్యనారాయణ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గుమ్మలక్ష్మీపురం

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీలు బుధవారం మండలంలోని కొత్తగూడలో ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో క్రీడోపాధ్యాయులు వైకుంఠరావు, పి.చంద్రమోహన్, ఎన్.మాధవరావు, మురళి నాగభూషణరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 27 పంచాయతీలను 6 బ్లాక్‌లుగా విభజించి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

'లెండీ'లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-డెంకాడ

జొన్నాడ వద్ద గల లెండీ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం అవగాహనా సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి సోతుస్టీరియో వైస్ ప్రెసిడెంట్ సబిత విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో మెరుగైన ఫలితాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కె.శిమరామకృష్ణ, ప్రిన్సిపల్ వివి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుస్తీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-నెల్లిమర్ల

జాతీయస్థాయి అండర్-19 స్కూల్‌గేమ్స్ కుస్తీ పోటీలకు నెల్లిమర్ల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల పీడీ బొమ్మాన రామరావు తెలిపారు. ఈ పోటీలకు విద్యార్థులు ఎంపికవడంపై ఆనందం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





ప్రమాదంలో మృతి చెందిన నాగూరు ప్రసాద్

రెండు బైకులు ఢీకొని ఇద్దరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-దత్తిరాజేరు

రెండు బైక్‌లు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. ఈ సంఘటన బుధవారం రాత్రి మండలంలోని కోమటిపల్లి సబ్‌స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...

దత్తిరాజేరు మండలం వంగర గ్రామానికి చెందిన నాగూరు ప్రసాద్ (38) మానాపురం నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. గజపతినగరం మండలం మరుపల్లికి చెందిన గెద్ద ఈశ్వరరావు (25) దత్తిరాజేరు నుంచి మరుపల్లి బైక్‌పై వస్తున్నాడు. దత్తిరాజేరు మండలంలోని కోమటిపల్లి సబ్‌స్టేషన్ వద్ద ఇద్దరు ఎదురెదురుగా ఢీకొన్నారు. దీంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన ఈశ్వరరావును స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆయన మృతిచెందాడు. ప్రసాద్ భార్య రాణి ప్రస్తుతం వంగర ఎంపిటిసి సభ్యులుగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈశ్వరరావుకు తల్లి సరస్వతమ్మ, సోదరి స్వప్న ఉన్నారు. ఇంజినీరింగ్ పూర్తిచేశాడు. మెరకముడిదాంలో వెదుర్లవలసలో బంధువుల ఇంటి వద్ద తల్లి, సోదరిని బైక్‌పై తీసుకెళ్లి, తిరిగి ఒక్కడు వస్తుండగా ప్రమాదం సంభవించింది. సంఘటనా స్థలానికి గజపతినగరం సిఐ కాళిదాసు, ఎస్ఐ నాయుడు చేరుకుని వివరాలు సేకరించారు.

ప్రమాదవశాత్తు రైతు దుర్మరణం

ప్రజాశక్తి-బొబ్బిలి

మండలంలోని కొత్తపెంటకి చెందిన పాడి రైతు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే ఆ గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పశు వైద్యాధికారులు ఏర్పాటు చేసిన శిబిరానికి తన ఆవును తీసుకు వెళ్తుండగా సగం దూరం వచ్చేసరికి ఒక్కసారిగా ఆవు రంకె వేసింది. దాన్ని అదుపు చేయలేక బేతనపల్లి సూర్యనారాయణ (67) ఎగిరిపడడంతో తలకు బలమైన గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సూర్యనారాయణ మృతితో వారు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

హత్య కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-గుర్ల

మండలంలోని పకీరుకిత్తలిలో సోమవారం రాత్రి రెండు కుటుంబాల మధ్య తగదాతో ఈశ్వరరావు అనే వ్యక్తి మరణించిన సంగతి తెలిసిందే. ఈ హత్య కేసులో ఎస్.శ్రీనును అచ్యుతాపురం జంక్షన్‌లో బుధవారం ఎస్ఐ రవి అదుపులోకి తీసుకున్నారు. శ్రీనును సిఐ డి.లక్ష్మణరావు బుధవారం అరెస్టు చేసి చీపురుపల్లి సబ్‌జైలుకు రిమాండ్‌కు తరలించారు. డిఎస్‌పి ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు శ్రీను

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి పర్యటన ఖరారు

పాల్గొంటారని తెలిపారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆదేశించారు.

పనులు వేగంగా పూర్తి చేయండి

కలెక్టర్ వివేక్‌యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏర్పాట్ల పరిశీలనలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి, ఎఎస్‌పి ఎం.దీపిక, ఆర్‌డిఒ బి.సుదర్శనదొర, డిఎస్‌పి సౌమ్యలత, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ కాంతిమతి, జెడ్‌పి సిఇఒ టి.వెంకటేశ్వరరావు, డిఆర్‌ఒ ఆర్‌ఎస్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెడల్ సాధించిన వల్లూరి శ్రీనివాసరావు

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వల్లూరికి సిల్వర్ మెడల్

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం కొండవెలగాడకు చెందిన ప్రముఖ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుడు వల్లూరి శ్రీనివాసరావుకు పూనేలోని ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌లో జరుగుతున్న ఆలిండియా ఇంటర్ సర్వీసెస్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సిల్వర్ మెడల్ లభించింది. జనవరి 2 తేదీ నుంచి 5తేదీ వరకు జరుగుతున్న పోటీల్లో బుధవారం సాయంత్రం జరిగిన స్నేచ్ 109 కేజీలు, క్రీన్‌అండ్ జెర్క్ 143 కేజీలు మొత్తంగా 252 కేజీలు బరువు ఎత్తి, సిల్వర్ మెడల్ సాధించాడు.

అద్దె గర్భాల పేరిట ఘరానా మోసం

ఏడుగురు మహిళల నుంచి రూ.4.20 లక్షలు వసూలు

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

నిందితుల కోసం గాలింపు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

'మీకు పిల్లలు పుట్టేశారు.. ఇంకా ఆ గర్భాల వల్ల ఉపయోగమేమీ లేదు. అదే మీరు ఆ గర్భాలను అద్దెకిస్తే మీకు రూ.8లక్షలు వరకు ఇస్తాం' అంటూ ఒక మహిళ పలువురు మహిళలను మోసం చేసిన ఘటన పట్టణంలో సంచలనం కలిగించింది. టూటౌన్ పోలీసుల కథనం ప్రకారం...

భీమిలి ప్రాంతానికి చెందిన ఆదిలక్ష్మి అలియాస్ జ్యోతి గర్భాలను అద్దెకు తీసుకుంటామంటూ కె.రాజేశ్వరి అనే మహిళను పరిచయం చేసుకుంది. నీకు అన్ని కష్టాలూ ఉన్నాయని, అప్పులు ఉన్నాయి కాబట్టి నీ గర్భాన్ని వేరొకరికి అద్దెకు ఇస్తే రూ.8లక్షలు వస్తాయని చెప్పడంతో ఆమె అంగీకరించింది. ఆమె ద్వారా మరో ఆరుగురు మహిళలు జ్యోతి వలలో పడ్డారు. అయితే వీరందరికీ టెస్టులు చేయించాలని చెప్పి వారి నుంచి కొంత డబ్బులు వసూలు చేయడం ప్రారంభించింది. అయితే వారు అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశపడి ఆమె అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చేశారు. అలా ఇప్పటివరకూ రూ.4లక్షల 20వేలు వరకు ముట్టజెప్పారు. ఇలా బుంగవీధి, కమ్మవీధికి చెందిన కె.రాజేశ్వరి, ఎస్.బుజ్జి, డి.దేవి, టి.రూప, సంతు, రాజి తదితరులు డబ్బులు చెల్లించారు. ఈ విషయమై కొంతమంది టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. వీరంతా ఒకచోట ఉన్నారన్న సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకునేసరికి నిందితురాలు పరారైంది. బుధవారం బాధితురాలు కె.రాజేశ్వరి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆశోక్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితురాలి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఆ ఎనిమిది శాతం ఎవరికి?

ఎన్‌టిఆర్ గృహనిర్మాణంలో వసూళ్లు ● కేంద్ర మంత్రి దత్తత గ్రామంలో వెలుగు చూసిన వైనం

ప్రజాశక్తి-విజయనగరం ప్రతినిధి

ఎన్‌టిఆర్ గృహనిర్మాణాల్లో అక్రమ వసూళ్ల బాగోతం బయటపడుతోంది. అధికార పార్టీ నాయకులు, గృహనిర్మాణశాఖ అధికారులు కలసి లబ్ధిదారుల నుంచి లంచాలు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. తాజాగా కేంద్ర విమానయానశాఖా మంత్రి పూసపాటి ఆశోక్‌గజపతిరాజు దత్తత గ్రామమైన ద్వారపూడిలో హౌసింగ్ అధికారుల కలెక్షన్ బాగోతం బయటపడింది. టిడిపి నాయకుల్లోని కుమ్ములాటలతో అసలు విషయం తేటతెల్లమైంది.

తెలుగు దేశం ప్రభుత్వం ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం కింద ఒక్కో ఇంటికి రూ.1.50లక్షలు మంజూరు చేస్తోంది. అయితే లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలంటే అధికార పార్టీ నాయకులకు ముడుపులు చెల్లించాల్సిందే. అలాగే ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక బిల్లు రావాలంటే అధికారులకు మామ్మూళ్లు కొట్టాల్సిందే. ఈ విషయాలు అందరికీ తెలిసినా ఏ ఒక్కరూ బయటపడడం లేదు. కానీ ద్వారపూడి గ్రామంలో మాత్రం అక్రమ వసూళ్ల బాబోతం బయటకొచ్చింది. ఈ గ్రామంలో అధికార పార్టీ నాయకులే ఈ విషయాలను కరపత్రాల ద్వారా వెల్లడించడం చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో జరిగిన ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటి నుంచి 8శాతం అంటే ఇంటికి రూ.12వేలు వసూలు చేశారట. వాస్తవానికి గ్రామంలో ఎన్‌టిఆర్ గృహనిర్మాణం కింద తొలి విడత 34, రెండవ విడత 45, మూడో విడత 25, 4వ విడత మొత్తం 129 ఇళ్లు మంజూరయ్యాయట. ఈ లబ్ధిదారుల నుంచి రూ.15,48,000 వసూలు చేసినట్లు తెలిసింది. ఇందులో 5శాతం లెక్కన రూ.9.67,500 హౌసింగ్ అధికారులకు చెల్లించారని సమాచారం. అయితే మిగిలిన డబ్బు రూ.5,80,500 ఏం చేస్తారన్న అంశం గ్రామంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయాలన్నీ ఆరా తీస్తున్నది ఏ ప్రతిపక్ష నాయకులు అనుకుంటే పొరపాటే. అధికార పార్టీకి చెందిన కీలక నాయకులే ఈ విషయాలను కరపత్రాల ద్వారా ప్రశ్నిస్తున్నారు. పైగా గతంలో తాను చేసిన వసూళ్ల అంశంపైనా గ్రామస్తులకు వివరణ ఇచ్చేశారు. మొత్తానికి ఇది ఒక్క ద్వారపూడి గ్రామానికి సంబంధించిన అంశమే కాదు. జిల్లా వ్యాప్తంగా హౌసింగ్ అక్రమ వసూళ్లకు నిలువెత్తు సాక్ష్యం.

నాణ్యత లేని 'చంద్రన్న' కానుకలు

కంపుకొడుతున్న సరుకులు కాలువల్లో పారబోత

ప్రజాశక్తి - బొబ్బిలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందజేస్తున్న చంద్రన్న కానుకల్లో నాణ్యతో లోపించింది. సరుకుల్లో పురుగులు ఉండడంతో వాటిని పేదలు కాలువల్లో పారబోసిన సంఘటన బొబ్బిలి పట్టణంలోని తారకరామాకాలనీలో బుధవారం చోటు చేసుకుంది. చంద్రన్న కానుకల పేరిట క్రిస్మస్, సంక్రాంతి పండగలకు పేదలకు ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా ఆరు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తోంది. వాటిలో బెల్లం, నెయ్యి, శనగపప్పు, కందిపప్పు, గోధుమపిండి, పామాయిలును అంద జేస్తున్నారు. ఈ సరుకులు నాసిరకంగా ఉన్నాయి. బెల్లం, నెయ్యి, పామాయిల్ కంపుకొట్టడం, గోధుమపిండిలో పురుగులుండడంతో లబ్ధిదారులు కాలువల్లో పారబోసారు. నాసిరకం సరుకులు రేషన్ డిపోలలో అందజేస్తున్నారని కాలనీకి చెందిన పి.శ్రీనివాసరావు, పలువురు మహిళలు ధ్వజమెత్తారు. ఈ సరుకులు వల్ల ప్రజలకు లాభం కంటే అనారోగ్యం పాలై నష్టాలు, కష్టాల పాలవుతామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టర్‌ను దోచి పెట్టేందుకే

ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థను నీరుగార్చి చంద్రన్న కానుకలుగా పేదలకు అందజేస్తున్న సరుకులు నాసిరకంగా ఉండడం దారుణం. కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకే ప్రభుత్వం చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తోంది.

పి.శంకరరావు, వి.శేషగిరి బొబ్బిలి

ఆర్ఎస్ఐల సేవలు ప్రశంసనీయం : ఎస్‌పి పాలరాజు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఆర్ఎస్ఐలు ఎన్.నాగరాజు, కె.శ్రీరాములు సేవలు ప్రశంసనీయమని ఎస్‌పి పాలరాజు తెలిపారు. ఆర్మ్‌డ్ రిజర్వు విభాగంలో ఆర్ఎస్ఐలుగా పనిచేసి రిజర్వు ఇన్‌స్పెక్టర్లుగా ఉద్యోగోన్నతి పొందిన నాగరాజు, శ్రీరాములుకు ఆ విభాగం ఆధ్వర్యాన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వు విభాగం చాలా కీలకమన్నారు. ఈ విభాగంలో ఆర్ఐ పాత్ర చాలా ముఖ్యమని, ఆర్ఐగా ఉద్యోగోన్నతులు పొందడంతోనే వారి బాధ్యతలు పెరిగాయని అన్నారు. జిల్లాలో ఇరువురూ సమర్ధవంతంగా పనిచేశారని, అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో పూర్తిచేశారని కొనియాడారు. అదనపు ఎస్‌పి ఎ.వి.రమణ మాట్లాడుతూ పోలీస్ శాఖకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి, దండుమారమ్మ కల్యాణ మండపం, స్టోర్సును అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వారికే చెందుతుందన్నారు. అనంతరం వారిని ఎస్‌పి, ఎఎస్‌పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్‌పి హనుమంతు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, గురునాథరావు, శంకరరావు, రమేష్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం

ప్రజాశక్తి - పార్వతీపురం

ఎట్టకేలకు ఏకలవ్య పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. పార్వతీపురం పట్టణ పరిధిలోని కొత్త బెలగాంలో గల గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉన్న భవనాన్ని సిద్దం చేసి గురువారం లాంఛనీయంగా ప్రారంభించనున్నారు. ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బి.చిరంజీవులు దీన్ని ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన విద్యాభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఏకలవ్య పాఠశాలలను రెండేళ్ల క్రితం ప్రారంభించారు. జిల్లాలో ఈ విధంగా మూడు పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలలో కేవలం ఇంగ్లీషు మీడియంలోనే గిరిజన విద్యార్థులకు బోధన చేయాల్సి ఉంది. ఇది ఐదో తరగతితో ప్రారంభమై ప్రతీ ఏటా అప్‌గ్రేడ్ అవుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకూ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. ఈ పాఠశాలలో చదువుకునేందుకు మంచి అవకాశమైనప్పటికీ ఆయా పాఠశాలలో కనీసం కావాల్సిన ఏర్పాటు చేయకపోవడంతో ఇప్పటి వరకూ మోక్షం కలుగలేదు.

గురుకుల పాఠశాలల్లోనే కొనసాగింపు

ఏకలవ్య పాఠశాలలు శాశ్వత భవనాలు వచ్చేంత వరకూ ప్రత్యామ్నాయంగా గురుకుల పాఠశాలల్లో రెండేళ్లుగా నడుపుతున్నారు. పక్కా భవనాలు నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన స్థలాలను కూడా సేకరణ చేయాలని రెవెన్యూశాఖకు ఉత్వర్వులు వచ్చాయి. ఆయా గ్రామాల్లో స్థలాలను సేకరణ చేసి అప్పగిస్తే ఒక్కో పాఠశాలలను ఆధునీక పద్దతులతో నిర్మాణం చేస్తారు. ప్రస్తుతం కొటికపెంటకు సంబంధించి సరాయివలసలోనూ, అనసభద్ర పాఠశాలలను వైఎస్‌వలసలోనూ, కురుపాం పాఠశాలను నీలకంఠపురం లోనూ నడుపుతున్నారు. ప్రతీ పాఠశాలకు 60 సీట్లు కేటాయించారు. గతేడాది కొటికిపెంట పాఠశాలలో ఆరుగురు, అనసభద్రలో 11 మంది, కురుపాంలో 20 మంది విద్యార్థులు ఐదో తరగతిలో చేరారు. పార్వతీపురంలో ప్రత్యామ్నాయంగా భవనాన్ని సిద్దం చేసి, నేటి నుంచి ఇక్కడే ఈ పాఠశాలలు నడిచేలా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ చర్యలు తీసుకుంటున్నారు. ఈ పాఠశాలలపై ఇటీవల జరిగిన పాలకవర్గ సమావేశంలో కూడా ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఏకలవ్య పాఠశాల

సమస్యల పరిష్కారమే లక్ష్యం



రేషన్ కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే గీత

'జన్మభూమి' సభలో ఎమ్మెల్యే మీసాల గీత

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. బుధవారం పట్టణంలోని 3, 4, 12, 13, 23, 24, 33, 34వ వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. 33వ వార్డులో రంగాలవారి వీధిలో నిర్వహించిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే గీత, 23వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గీత, చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పురపాలక సంఘంలో కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. స్వచ్ఛ పట్టణం విజయనగరాన్ని తయారు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లను పంపిణీ చేశారు. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్ర, అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఆయా వార్డులు కౌన్సిలర్లు వి.మణికుమారి, బలివాడ లలిత, మేకా అనంతలక్ష్మి, కరణం విజయలక్ష్మి, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల మంజూరుపై చైర్మన్‌ను నిలదీత

ఇళ్ల మంజూరుపై చైర్మన్ రామకృష్ణను 13వ వార్డు మహిళలు నిలదీశారు. బుధవారం స్థానిక 13వ వార్డులోని అశోక్‌నగర్‌లో జన్మభూమి గ్రామసభను ఏర్పాటు చేశారు. పట్టణ పౌరసంక్షేమ సంఘం ఆధ్వర్యాన మహిళలు.. రోడ్డు వెడల్పులో కోల్పోయిన 137 ఇళ్ల స్థానంలో కొత్తగా నిర్మించి ఇస్తామన్న హామీపై చైర్మన్‌ను ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలూ రాకపోవడం వల్ల ఇళ్లు మంజూరు చేయలేదని చైర్మన్ చెప్పడంతో వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు.

సారిపల్లి, కొండకరకాం ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇస్తామని చైర్మన్ చెప్పి నేడు ప్రభుత్వంపై నెట్టేయడం సరికాదని మండిపడ్డారు. ఇళ్ల నిర్మాణంపై స్పష్టమైన హామీ ఇచ్చే వరకూ సభను జరగనివ్వబోమని స్పష్టం చేసి, కాసేపు అడ్డుకున్నారు. మహిళల ఆగ్రహాన్ని గ్రహించిన చైర్మన్.. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పడంతో వారంతా శాంతించారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డిఇఒ నాగమణి, జెవివి నాయకులు కృష్ణాజి

తొలి గెలుపు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

పరీక్షల ముందు భయాన్ని పోగొట్టేందుకు, ఆత్మవిశ్వాసాన్ని నింపి మెరుగైన ఫలితాలు సాధించేలా జెవివి రూపొందించిన తొలిగెలుపు పుస్తకాన్ని డిఇఒ జి.నాగమణి బుధవారం ఆవిష్కరించారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు ఎంవిఆర్ కృష్ణాజి, ఎవి రాజశేఖర్‌తో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జెవివి రూపొందించిన ఈ పుస్తకం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. సులభంగా ఉత్తీర్ణులు కావడానికి, మెరుగైన మార్కులు సాధించేందుకు దోహదపడుతుందన్నారు. అనంతరం కృష్ణాజి మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ నెల 12వ తేదీన ఇదే అంశంపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో

మహిళా విద్యాభివృద్ధికి కృషి

ఐద్వా, యుటిఎఫ్ ఆధ్వర్యాన జయంతి వేడుకలు

ప్రజాశక్తి -కంటోన్మెంట్

సావిత్రిభాయి పూలే స్ఫూర్తితో మహిళా విద్యాభివృద్ధికి కృషి చేయాలని ఐద్వా పట్టణ కార్యదర్శి రమణమ్మ కోరారు. స్థానిక రామకృష్ణనగర్‌లో బుధవారం ఐద్వా నాయకురాలు జగదాంబ అధ్యక్షతన సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో రమణమ్మ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే బాలికల విద్యకు ఎనలేని కృషి చేశారని, స్త్రీ చైతన్యానికి ఆమె కారణమని అన్నారు. ప్రతి మహిళా సావిత్రిభాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు అనంతరం పట్టణ కమిటీ అధ్యక్షులు పుణ్యవతి మాట్లాడుతూ వెనుకబడిన స్త్రీ విద్యకు, చైతన్యానికి సావిత్రిభాయి విశేష కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్ష్మి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యాన

విజయనగరంటౌన్ : యుటిఎఫ్ ఆధ్వర్యాన గాజులరేగలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతిని ప్రధానోపాధ్యాయులు అరుణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళల పట్ల వివక్షతకు వ్యతిరేకంగా సావిత్రిభాయి స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు. అనంతరం అరుణకుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని సునీత, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమర్ భవనంలో నిర్వహించిన సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొంతమంది ఉపాధ్యాయినులను సత్కరించారు. కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు కె.జోగారావు, ప్రధాన కార్యదర్శి డి.శ్యామ్ పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా అభివృద్ధి వేదిక కార్యాలయంలో సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు ఆధ్వర్యాన ఆమెకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో చోడి ఆదినారాయణ, కె.రామారావు, కె.సోములు, జి.ఈశ్వరరావు, ఎం.దుర్గారావు పాల్గొన్నారు.

సుజాత విద్యాసంస్థల్లో..

కొత్త అగ్రహారంలోని గుంటూరు సుజాత విద్యాసంస్థల్లో సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ బి.ఎ.రావు మాట్లాడుతూ మహిళల్లో అక్షరబీజాలు నాటిన స్ఫూర్తి ప్రదాయిని సావిత్రిభాయి పూలే అని కొనియాడారు. అనంతరం పిటిసి సిఐ మంగవేణి మాట్లాడారు. అనంతరం అధ్యాపకులు జి.వెంకట పద్మలతను సత్కరించారు.



సావిత్రిభాయి పూలే జయంతి సభల్లో మాట్లాడుతున్న ఐద్వా నాయకులు రమణమ్మ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు



వలంటీర్లను అభినందిస్తున్న పిఒ

యువజనోత్సవాల్లో సత్తాచాటిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన యువజనోత్సవాల్లో జిల్లాకు చెందిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సత్తాచాటారు. ఎయులోని టిఎల్ఎన్ హాల్లో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి పోటీల్లో వివిధ జిల్లాల నుంచి వంద మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. ఇందులో జిల్లాకు చెందిన 15 మంది పాల్గొన్నారు. ఆరుగురు వలంటీర్లు ప్రథమ స్థానంలో నిలిచారని ఎన్ఎస్ఎస్ జిల్లా పిఒ ఎన్‌విఎస్ సూర్యనారాయణ తెలిపారు. వీరిని రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వలంటీర్లను అభినందించారు.



మాట్లాడుతున్న అబ్దుల్ రవూఫ్

రక్తదానంపై అవగాహన

కంటోన్మెంట్ : డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న గ్రో శిక్షణ కేంద్రంలో బుధవారం గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యాన రక్తదానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయొచ్చని, దీనిపై ఎవరూ అపోహలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి, ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అనంతరం గ్రో శిక్షణ కేంద్రం ఏరియా మేనేజర్ ఎస్.వి.సంతోష్ మాట్లాడారు. కార్యక్రమంలో టి.నరేష్, దినేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జీ

అవినీతికి వ్యతిరేకంగా పోరాటం

కంటోన్మెంట్ : ప్రతి కార్యకర్తా అవినీతికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జీ కోరారు. ప్రజలకు ఎప్పుడూ అండగా లోక్‌సత్తా నిలుస్తుందన్నారు. బుధవారం స్థానిక లోక్‌సత్తా పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతున్న లోక్‌సత్తా ప్రజల్లో మంచి అభిప్రాయాన్ని కలిగి ఉందన్నారు ఎప్పుడూ ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం సాగిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు దామోదర్, అనంతలక్ష్మి, రామలక్ష్మి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయనగరం
గురువారం
4 జనవరి 2018

ఇది ఉ(ప)త్తి కొనుగోలు

ఒక్క కేజీ కూడా కొనలేదు • కానరాని అధికారులు
జోరుగా సేకరిస్తున్న వ్యాపారులు • నిబంధనల పేరిట అడ్డంకి
జిన్నింగ్ మిల్లుతో కుమ్మక్కే కారణమా? • ప్రభుత్వ తీరుపై విమర్శలు

ప్రజాశక్తి - సాలూరు


స్థానిక ఎఎంసి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం ఉత్తుత్తిగానే మారిపోయింది. ప్రారంభించిన నాటి నుంచి ఇక్కడ ఒక కేజీ కూడా కొనలేదు. సరిగ్గా 40 రోజుల క్రితం ఎఎంసి గొడౌన్‌లో ఈ కేంద్రాన్ని ఎంఎల్‌సి జి.సంధ్యారాణి, మాజీఎంఎల్ఎ ఆర్‌పి భంజ్‌దేవ్ ప్రారంభించారు. అప్పటి నుంచి ఖాళీగానే ఉంది. ఎవరైనా రైతు అమ్మకానికి తెచ్చిన పత్తిని కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నాణ్యత కాదన్న సాకుతో తిరస్కరించేశారు. ఈ విషయం ప్రచారమైపోవడంతో తర్వాత ఏఒక్కరూ రాలేదు. దళారుల బారిన పడకుండా రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేశామని చెబుతున్న ప్రభుత్వ లక్ష్యం చివరికి నెరవేరలేదు


పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన ఎఎంసి గోదాము ఇదే

జిల్లాలోని ఏకైక పత్తి కొనుగోలు కేంద్రంలో ఒక క్వింటా పత్తిని కూడా కొనలేదంటే ప్రభుత్వ తీరును, అధికారుల చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తోంది.

ప్రైవేటు వ్యాపారుల జోరు

మరోవైపు ప్రైవేటు వ్యాపారులు యథేచ్ఛగా కొంటున్నారు. తూనికల్లో మోసగించినా రైతులు వారినే ఆశ్రయించక తప్పడంలేదు. క్వింటాకు పత్తికి ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.4,320. ఇది కూడా ఎనిమిది శాతం తేమ ఉంటేనే ఈ ధరకు కొంటారు. తేమ శాతం పెరిగిన కొద్దీ ధర తగ్గిపోతుంది. 12శాతం మించితే కొనరాదని సిసిఐ నిర్దేశించింది. దీనికితోడు పంటను ఇప్పటికే ఈ క్రాఫ్ బుకింగ్ విధిగా చేసుకోవాలన్న నిబంధనలు కూడా ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ విధానంపై 90 శాతం మంది రైతులకు అవగాహన లేకపోవడం, వ్యవసాయాధికారులు కూడా చెప్పపోవడంతో వారికి శాపంగా మారింది.



అతి జాగ్రత్తలతో నష్టం

సిసిఐ నిర్దేశించిన నిబంధనలు కూడా రైతుల పాలిట శాపంగా మారాయి. గతంలో పత్తి కొన్నప్పుడు జరిగిన అక్రమాలతో కొంతమంది ఉద్యోగులపై వేటు పడింది. ఇక్కడ పని చేసిన ఎఎంసి కార్యదర్శి కూడా సస్పెన్షన్‌కు గురయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో పత్తి కొనుగోలులో జరిగిన అక్రమాల నేపథ్యంలో సిపిఐ కఠినమైన నిబంధనలు జారీ చేసింది. అయితే ఇవి రైతులకు శాపంగా తయార య్యాయి.

20 వేల ఎకరాల్లో సాగు

రామభద్రపురం, సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో సుమారు 20 వేల ఎకరాల్లో ఈ పంటని సాగు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ఉత్సవ విగ్రహంగా మారడంతో వీరంతా ప్రైవేటుకే అమ్ముకోవాల్సి వచ్చింది. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం వద్ద ఒక అధికారిని నియమించింది. రైతులెవరూ రావడంలేదని దీన్ని మూసేశారు. దీనికి కేటాయించిన గోదాములోనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అధికారికంగా పత్తి కొనుగోలు కేంద్రం ఉన్నప్పటికీ అనధికారికంగా ఎత్తేసినట్లేనని తెలుస్తోంది.

మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కు?

నిబంధనలు సాకు చూపి సిసిఐ అధికారులు పత్తి కొనుగోలు చేయకపోవడానికి ప్రధాన కారణం పత్తి మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కవడమే కారణమని ప్రచారం జరుగుతోంది. రామభద్రపురం మండలం బూసాయవలస వద్ద చాలాకాలంగా ఈ మిల్లు నడుస్తోంది. ప్రైవేటు వ్యాపారులు పత్తిని కొని ఇక్కడికి సరఫరా చేస్తుంటారు. నాలుగు మండలాల్లో ఉత్పత్తి అయిన పత్తినంతటినీ ఈ మిల్లుకు సరఫరా కావాలన్న ఉద్దేశంతోనే సిసిఐ కేంద్రంలో కొనడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మిగిలిన కేంద్రాల్లో కొంటున్నా ఇక్కడ మాత్రం నాణ్యత పేరిట అధికారులు నిరాకరించి ప్రైవేటు వ్యాపారుల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తున్నారు. చివరికి ఎఎంసిలో ప్రారంభించిన పత్తి కొనుగోలు కేంద్రం 'ఉత్తి' కేంద్రంగా మిగిలిందనడంలో సందేహం లేదు.


ప్రయివేటు వ్యాపారులు కొని తరలిస్తున్న పత్తి

కడలి కల్లోలం.. తీరంలో కలకలం

ఆ చల్లని సముద్రగర్భం.. దాచిన బడబాణలమెంతో.. ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందోరో.. అని ఓ కవి వర్ణిస్తాడు. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే అటు కడలి, ఇటు నింగి ఉప్పొంగితే జరిగే ఎంత నష్టం జరుగుతోందో అనేక సందర్భాల్లో మనకి స్పష్టమవుతోంది. ఇందుకు మంగళ, బుధవరాల్లో మండలంలని ముక్కాంలో జరిగిన పరిణామాలే ఉదాహరణగా చెప్పొచ్చు. ఎన్నడూ లేనిది సముద్రం కల్లోలం సృష్టించింది. ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. ఈ పరిణామం ఇటు తీరంలోను, అటు జిల్లాలోనూ కలకలం సృష్టించింది. ఎన్నడూ లేనిది ఇలాంటి పరిస్థితి రావడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. రక్షణ గోడ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

- ప్రజాశక్తి, భోగాపురం.





మధుమేహం.. అప్రమత్తత అవసరం

ఆహారంలో జాగ్రత్తలతోనే నియంత్రణ - అశ్రద్ధ చేస్తే చాలా ప్రమాదం
ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలి - వైద్యుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి - విజయనగరం

రక్తంలో చక్కెరస్థాయి నియంత్రణలో ఉన్నంత వరకు మధుమేహం ఇబ్బంది పెట్టదు. సుగర్ సమస్య ఉన్నవారు ఏది పడితే అది తినడం మంచిది కాదు. ఎలాంటి పదార్థాలకు దూరంగా ఉండాలో ఒకసారి చూద్దాం. వైట్ బ్రెడ్, వైట్‌ఫ్లోర్, పాలిస్డ్ రైస్ ఎక్కువగా తినకకపోవడం ఉత్తమం. వీటి మోతాదు పెరిగితే మధుమేహం స్థాయి కూడా పెరిగే అవకాశం ఉంటుంది. వీటికి బదులు బ్రౌన్‌రైస్, బ్రౌన్ బ్రెడ్, గోధుమలకు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. పాల ఉత్పత్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఇందులోని శాచురేటెడ్ ఫ్యాట్స్ చెడు కొవ్వును బాగా పెంచుతాయి. తద్వార గుండె సంబంధిత రోగాల ముప్ప తలెత్తుతాయి.


ఆరోగ్య తనిఖీలు చేయించుకుంటున్న మధుమేహ రోగి

పాలు, శీతలపానీయాలు, వేపుడు పదార్థాలతో ప్రమాదం

కాబట్టి పాల ఆధారిత పదార్థాలైన బటర్, మీగడ పెరుగు, నెయ్యిలను మానేయాలి. వీటికి ప్రత్యామ్నాయంగా మీగడ తీసిన పెరుగు, చిలికిన మజ్జిగ, డబుల్ టోన్డ్ మిల్క్ వంటివి తీసుకోవచ్చు. చెడు కొవ్వును పెంచే వాటిలో వేపిన పదార్థాలు చాలా ప్రమాదకరమైనవి. సుగర్ ఉన్న వాళ్లు ఫ్రెంచ్‌ఫ్రైస్, ఆలూ చిప్స్, పకోడి, పాపడ్‌ల జోలికి వెళ్లకపోవడం చాలామంచింది. నూనెలో వేయించిన పదార్థాలు తినడంతో బరువు పెరుగుతారు. స్థూలకాయం మధుమేహానికి అత్యంతం శత్రువుగా చెప్పొచ్చు. మార్కెట్‌లో లభించే శీతలపానీయాల్లో చక్కెర స్థాయి అత్యధికంగా ఉంటుంది. ఒక్క బ్రాండెడ్ డ్రింక్‌లోనే ఆరు నుంచి ఏడు చెంచాల చక్కెర ఉంటుందని పరిశోధనల్లో స్పష్టమవుతోంది. సుగర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న పానీయాలను తాగడంతో మధుమేహులకు ఇబ్బందులు తప్పవు. పండ్ల రసాలతో కూడా రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువవుతాయి. కాబట్టి పండ్ల రసాలు మానేసి, తాజా పండ్లు తినడం ప్రయోజనకరం. పండ్లలో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పీచుపదార్థం లభిస్తుంది. జీర్ణశక్తి చురుగ్గా ఉంటుంది. ఆల్కహాల్‌కు దూరంగా ఉండాలి.


ఇన్సులిన్ ఇంజక్షన్ చేసుకుంటున్న రోగి



ప్రమాదకరంగా మధుమేహం

ప్రపంచంలో దాదాపు తొమ్మిశాతం మంది జనాభా మధుమేహం(సుగర్)తో బాధపడుతున్నారని ఒక అధ్యయనం ద్వారా తెలుస్తోంది. ఇటీవల కాలంలో జిల్లాలోనూ దీని ప్రభావం పెరుగుతోంది. గతంలో ఈ రోగులు విశాఖపట్నం వంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునేవారు. గత ఐదేళ్లలో ప్రత్యేక వైద్యనిపుణులు జిల్లా కేంద్రంతోపాటు ప్రధాన పట్టణాల్లో సేవలు అందించడం మొదలెట్టారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెరగడంతో ప్రాక్టీసు పెరిగిందని ఓ వైద్యనిపుణులు చెబుతున్నారు.

ఆహారంలో ఉండాల్సినవి

సాధారణంగా మధుమేహులు ఆహారం ఈ వస్తువులు ఉండేలా చూసుకోవాలి. కాకర, ఉసిరి, పొట్లకాయ, పసుపు, మునగకాయలు, మునగాకు పొడి, బార్లీ, గోధుమలు, పెసర్లు, లవంగాలు, మిరియాలు, వెల్లుల్లి, సోయ, దోసకాయ, పాలకూర, మెంతులు, అల్లనేరేడు పండు, తులసి వంటివి తీసుకోవచ్చు.




సుగర్ లెవల్ పరీక్ష

జాగ్రత్తలతోనే నియంత్రణ



మధుమేహం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వచ్చాక జాగ్రత్తలతోనే నియంత్రించగలం. నిర్లక్ష్యపు ఆహారపు అలవాట్లతో 30 ఏళ్ల నిండకుండానే జనం దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు, ఇందులో ప్రధానంగా మధుమేహం, అధిక రక్తపోటుతోపాటు స్థూలకాయ సమస్యలు ఉన్నాయి. ఇందులో మధుమేహం ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో స్వల్ప మార్పులతో దరి చేరకుండా చేయచ్చు.

డాక్టర్ ఎస్‌వి రమణ,
ప్రముఖ వైద్య నిపుణులు, విజయనగరం.

ఎవరికి వారే!



ఎమ్మెల్యేకు ఇరువైపులా ఎడమొహం, పెడమొహంగా ఉన్న ఎంపిపి, జెడ్‌పిటిసి

- టిడిపిలో గ్రూపుల పోరు
- జన్మభూమి సాక్షిగా ఎడమొహం, పెడమొహం

ప్రజాశక్తి-గజపతినగరం

అధికార పార్టీని గ్రూపుల గోల వెంటాడుతోంది. ప్రజాప్రతినిధులు ఒకరికొకరు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తూ, ఎవరిదారిన వారు సభలకు, సమావేశాలకు హాజరవుతున్నారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సాక్షిగా టిడిపి నాయకులు ఎడమొహం, పెడమొహంగా ఉంటూ గ్రామసభల్లో పాల్గొంటున్నారు.

మండలానికి ఎమ్మెల్యే కె.అప్పలనాయుడు వచ్చినప్పుడు మాత్రం ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్ గ్రూపులు హాజరవుతున్నాయి. ఎమ్మెల్యే రాని కార్యక్రమాలకు ఏ గ్రూపు వారు ఆ నాయకుల వెంటే నడుస్తున్నారు. గజపతినగరంలో రెండేళ్లుగా ఎంపిపి, జెడ్‌పిటిసికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి విభేదాలు చేరాయి. అందుకు ఏడాది తర్వాత జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం కూడా వేదికైంది. ఎంపిపి గ్రూపు పాల్గొనే గ్రామాల్లో గ్రామసభలకు జెడ్‌పిటిసితో సహా గ్రూపు మొత్తం గైర్హాజరవుతోంది. జెడ్‌పిటిసి గ్రూపు పాల్గొనే సభల్లో వారు కూడా అంతే. జన్మభూమి కార్యక్రమంలోనైనా రెండు గ్రూపులకు చెందిన వారు కలిసి గ్రామసభలకు హాజరై, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తమవంతు ప్రయత్నం చేస్తారంటే అదీ లేదు. దీంతో గ్రామస్థాయి టిడిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తమ సమస్యలను ఏ గ్రూపు వారికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. అధికారుల పరిస్థితీ అదేవిధంగా తయారైంది. మండలానికి మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డులకు సైతం గ్రామాల వారీగా ఎవరిని ఎంపిక చేయాలో అన్న విషయానికి వచ్చేసరికి అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి వచ్చింది. ఇటీవల ఎంపిడిఒ కార్యాలయంలో వీటి ఎంపికకు సంబంధించి ఎంపిపి గ్రూపు గ్రామాల వారీగా నాయకులతో చర్చించగా, ఆ సమావేశానికి జెడ్‌పిటిసి గ్రూపు హాజరుకాలేదు. దీంతో మండలంలో ఏ కార్యక్రమం చేపట్టాలన్నా అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఎంపిపి, జెడ్‌పిటిసి ఎడమొహం, పెడమొహం మాదిరిగా ఉండటంతో ప్రజలు ఎవరికి వినతులు ఇస్తే ఎవరేమంటారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు.

లోగిశలో రభస



లోగిశలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

పింఛన్ల మంజూరుపై నిలదీత

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని లోగిశ గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభ రసాభాసగా మారింది. గ్రామంలో అర్హులైన పింఛనుదారులు అనేకమంది ఉన్నప్పటికీ టిడిపికి అనుకూలంగా ఉన్న వారికే పింఛన్లు మంజూరు చేస్తున్నారంటూ గ్రామానికి చెందిన సుంకరి నాగరాజు, సామంతుల పైడిరాజు... మండల ప్రత్యేకాధికారి ఆశాదేవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్‌పిటిసి సభ్యులు మక్కువ శ్రీధర్ స్వగ్రామమైనా గ్రామసభకు రాకుండా ఎందుకు గైర్హాజరయ్యారని ప్రశ్నించారు. జెడ్‌పిటిసి వచ్చి పింఛన్లు, రేషన్‌కార్డులపై సమాధానం చెప్పాకే గ్రామసభను కొనసాగించాలని, అంతవరకు సభ జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. దీంతో అధికారులు, నాయకుల మధ్య గందరగోళం నెలకొంది. కొద్దిసేపు సభను తూ.తూ మంత్రంగా నిర్వహించి అధికారులు వెనుదిరిగారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.శేషగిరిరావు పాల్గొన్నారు.

మండలంలోని జిన్నాం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మాజీమంత్రి పడాల అరుణ పాల్గొన్నారు. ఇదే సభకు హాజరైన ఎంపిపి గంట్యాడ శ్రీదేవి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రావి శ్రీధర్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వెంకటరమణ సభ ప్రారంభమైన కొద్దిసేపటికే వెనుదిరిగారు. దీంతో అరుణ ఆధ్వర్యాన సభను ఎంపిడిఒ ఈశ్వరరావు నిర్వహించారు.

'ప్రతిఒక్కరికీ పథకాలు'

గంట్యాడ : ప్రభుత్వ పథకాలను అందుకుని ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందాలని జెడ్‌పిటిసి కొరుపోలు రమేష్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం, మురపాక, వసాది, కొటారుబిల్లి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మురపాకలో నిర్వహిస్తున్న ప్రతి జన్మభూమి కార్యక్రమంలోనూ దరఖాస్తులు చేసుకున్నా సమస్యలు పరిష్కారం కాలేదని సర్పంచ్ ఇ.రమేష్‌కుమార్ సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పర్యటించారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రంధి రామునాయుడు, తహశీల్దార్ నీలకంఠరావు, సిరిపురం ఎంపిటిసి జైహింద్‌కుమార్, ఎస్‌ఐ నారాయణరావు, టిడిపి మండల అధ్యక్షులు కె.భాస్కరనాయుడు పాల్గొన్నారు.

గ్రామసభ నిర్వహణపై ఎమ్మెల్యే అసంతృప్తి

ప్రజాశక్తి-దత్తిరాజేరు

జన్మభూమి గ్రామసభలకు పింఛనుదారులు మాత్రమే హాజరుకావడంపై ఎమ్మెల్యే కె.అప్పలనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని ఎస్.బూర్జివలస, రాజులరామచంద్రపురం, పాచలవలస, కె.కొత్తవలస గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. స్థానిక సర్పంచ్‌లు, నాయకులు చొరవ తీసుకుని గ్రామసభలకు ప్రజలు హాజరయ్యేలా చూసి, సమస్యలు తెలియజేస్తేనే పరిష్కారమవుతాయని చెప్పారు. అధికారులు గ్రామాలకు వచ్చేటప్పుడు సమస్యలు తెలియజేయకుండా, తరువాత కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాలాన్ని, డబ్బుని వృథా చేసుకోవద్దన్నారు. మండలంలో 600 మంది పింఛన్ల కోసం దరఖాస్తులు చేశారని, 517 మందికి మంజూరు చేశామని తెలిపారు. తొలుత సంక్షేమ పథకాలపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.రాజేశ్వరి, వైస్ ఎంపిపి పి.మోహనరావు, మండల ప్రత్యేకాధికారి వెంకటరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పి.వెంకటరమణ, కె.వెంకటలక్ష్మి, ఎం.రాము, జి.జగన్నాథం, ఎంపిడిఒ కృష్ణవేణమ్మ, తహశీల్దార్ కల్పవల్లి, టిడిపి మండల కన్వీనర్ బి.సత్తిబాబు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు గ్రామాల బాట

ప్రజాశక్తి-లక్కవరపుకోట

లక్కవరపుకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బుధవారం రాత్రి గ్రామాలబాట పట్టారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి రంగరాయపురంలో 22 మంది విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.కిరణ్‌కుమార్, ఇ.సాయి కృష్ణారావు, పి.కాశీవిశ్వనాథం, జి.గోవింద పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న రమాదేవి

రమాదేవికి రాష్ట్ర స్థాయి అవార్డు

ప్రజాశక్తి-కొత్తవలస

మండలంలోని దిగువ ఎర్రవానిపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని డి.రమాదేవికి అరుదైన గౌరవం లభించింది. పాఠశాలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో, గ్రామాన్ని అక్షరాస్యతతో తీర్చిదిద్ది, ఒడిఎఫ్ గ్రామంగా కృషి చేయడంతో సావిత్రిభాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డును ఆమెకు విశాఖపట్నంలో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు అందించారు.

మరుపల్లి రేషన్ డిపోపై దాడులు

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని మరుపల్లి గ్రామంలోని రేషన్ డిపోపై విజిలెన్స్ అధికారులు బుధవారం దాడులు చేపట్టారు. రెండో నంబరు డిపోపై విజిలెన్స్ సిఐ శ్రీనివాసరావు, సిఎస్ డిటి వివిఎస్ఎన్ మూర్తి దాడులు చేశారు. డిపోలో 1438 కిలోల బియ్యం, 6 కిలోల పంచదార, మూడు చంద్రన్న కానుకల కిట్లు రికార్డుల ప్రకారం లేవు. దీంతో డీలరు గెడ్డ చంద్రశేఖర్‌పై సిఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. డిపో రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో విఆర్ఒ మురళీ పాల్గొన్నారు.



డిపోలో పరిశీలిస్తున్న అధికారులు

సాంకేతిక శిక్షణ అవసరం

ప్రజాశక్తి-కొత్తవలస

పాలిటెక్నిక్ విద్యార్థులకు సాంకేతిక రంగంలో శిక్షణ ఎంతో అవసరమని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్.కె.నరసింహరాజు అన్నారు. మండలంలోని నరపాం వద్దనున్న కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు బుధవారం ఎపిఎస్-ఎస్‌డిసి, సిఐటిఎం కళాశాల సంయుక్తంగా శిక్షణ ఇచ్చాయి. మెకానికల్ బ్రాంచ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ నెల ఐదో తేదీ వరకు శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి ప్రతినిధులు కృష్ణ తపన్, కుమార్, ప్రియదర్శిని, సుధీర్, సత్య పవన్ పాల్గొన్నారు.

ఎస్‌సి కార్పొరేషన్ రుణాలు మంజూరు

ప్రజాశక్తి-కొత్తవలస

ముసిరాంలో ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా మంజూరైన రుణాలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి కె.రమణమ్మ, వైస్ ఎంపిపి పి.రాజన్న, ఎంపిడిఒ పి.నారాయణరావు, టిడిపి మండల అధ్యక్షులు కె.వెంకటరమణ, మొయ్యి గణేష్ పాల్గొన్నారు.



రుణాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

అర్హులకే ప్రభుత్వ పథకాలు

కాపుశంభాం 'జన్మభూమి' సభలో మంత్రి రంగారావు


గరివిడిలో చంద్రన్న సంక్రాంతి సరుకులను అందజేస్తున్న మంత్రి రంగారావు

ప్రజాశక్తి-గరివిడి

ప్రభుత్వ పథకాల అమల్లో దళారుల ప్రమేయం లేకుండా అర్హులకే నేరుగా లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర గనులు, భూగర్భ, శాఖ మంత్రి ఆర్‌వి సుజయకృష్ణ రంగారావు తెలిపారు. బుధవారం కాపుశంభాం గ్రామంలో ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు లబ్ధి, గ్రామాలకు ప్రయోజనం కల్పించేందుకే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పథకాలు పొందాలన్నారు. ఎన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలకు సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. చీపురుపల్లి జూనియర్, డిగ్రీ కళాశాలల భవనాలకు మరమ్మతులు చేయించేందుకు నిధులు మంజూరుచేస్తామని, కాపుశంభాం ఎస్‌సి కాలనీలో జెడ్‌పి చైర్‌పర్సన్ మంజూరుచేసిన బోరు నిర్మాణం పనులను త్వరలో ప్రారంభిస్తామని హామీనిచ్చారు. ముందుగా కాపుశంభాం లో రూ.30 లక్షలు ఎస్‌డిపి నిధులతో పూర్తిచేసిన 20 వేల లీటర్ల సామర్థ్యం గల అదనపు నీటి ట్యాంకును మంత్రి ప్రారంభించారు. ప్రతి ఇంటికి కుళాయి పథకాన్ని ప్రారంభించారు. గ్రామంలో వెటర్నరీ, వైద్య శిబిరాలు, వ్యవసాయ స్టాళ్లను పరిశీలించిన మంత్రి లబ్ధిదారులకు సబ్సిడీ వ్యవసాయ యంత్రాలను, సూక్ష్మ పోషకాలు, జిప్సింను పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు, వడ్డీ రాయితీలను అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పి చైర్‌పర్సన్ స్వాతీరాణి, వైస్‌చైర్మన్ బలగం కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు, జెసి-2 కె.నాగేశ్వరరావు, ఆర్‌డిఒ మురళి తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యులు మీసాల వరహాల నాయుడు తెలిపారు. మండలంలో పత్తికాయవలస, పెదనడిపల్లి గ్రామాల్లో


చంద్రన్న సరుకులు అందజేస్తున్న జెడ్‌పిటిసి సభ్యులు వరహాలనాయుడు

నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు రౌతు కామునాయుడుతో పాటూ కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ పేదల అభ్యున్నతే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను ప్రజలకు అందజేశారు. పత్తికాయవలస, పెదనడిపల్లిలో గర్భిణులకు సీమంతాలు జరిపించారు. కార్యక్రమంలో ఆర్‌ఇసిఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, తహశీల్దార్ బిఎం ముక్తేశ్వరరావు, ఇఒపిఆర్‌డి, అధికారులు పాల్గొన్నారు.

డెంకాడ : పేద ప్రజల కోసం ప్రభుత్వం పనిచేస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడు తెలిపారు. బుధవారం ఆకులపేట, జొన్నాడ, బొడ్డవలస, డి.తాళ్ళవలసలో నిర్వహించారు. జొన్నాడలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు, పండగలకు చంద్రన్న కానుకలు ఇస్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కంది చంద్రశేఖర్‌రావు, జెడ్‌పిటిసి సభ్యులు పతివాడ అప్పలనారాయణ, తహశీల్దార్ పి.రామకృష్ణ, ఎంపిడిఒ జిఎస్ నిర్మలాదేవి, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'జన్మభూమి' సభలో నిలదీత

పూసపాటిరేగ : పచ్చచొక్కా వేసుకున్న వారికే సంక్షేమ పథకాలు ఇస్తున్నారంటూ బుధవారం మండలంలోని గుంపాంలో జరిగిన జన్మభూమి సభలో అధికారులతో పాటు ఎంపిపి, జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు మహంతి చిన్నంనాయుడును గ్రామస్తులు నిలదీశారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశం వినిపించిన అనంతరం గ్రామానికి 27 పింఛన్లు మంజూరయ్యాయని ఎంపిడిఒ ఎమ్‌ఎల్ నారాయణరావు చదివారు. వెంటనే గ్రామస్తులతో పాటు వైసిపి నాయకులు అడ్డుపడ్డారు. గత జన్మభూమిలో తమ గ్రామానికి 34 పింఛన్లు మంజూరయ్యాయని చదివి కేవలం 17 మంది టిడిపి కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేశారన్నారు. ఈసారి కూడా నాలుగు పింఛన్లు మాత్రమే మంజూరుచేసి 27 పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఎందుకు మాయ చేస్తున్నారంటూ వైసిపి నాయకులు యడ్ల సూర్యనారాయణ, ఇనుగంటి రాకేష్‌వర్మతో పాటు గ్రామస్తులు నిలదీశారు. దాంతో సభంతా రసాభసాగా మారింది. అధికార పార్టీ వారికే పింఛన్లు, గృహాలు మంజూరు చేస్తున్నారంటూ టిడిపి జిల్లా అధ్యక్షులు, ఎంపిపి మహంతి చిన్నంనాయుడును నిలదీశారు. సంక్షేమ పథకాలు మీ కార్యకర్తలకే ఇస్తునప్పుడు జన్మభూమి పేరుతో సభలెందుకంటూ నినాదాలు చేశారు. సభలను అడ్డుకోవడానికే వచ్చారా అంటూ వారిపై ఎంపిపి ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో సంక్షేమ పథకాలు అందరికీ అమలయ్యేలా చూస్తానంటూ సభను అర్థాంతరంగా ముగించారు.

సర్పంచికి ఆహ్వానం ఇవ్వలేదని కలెక్టర్‌కు ఫిర్యాదు

తమ గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామ సభతో పాటు పంచాయతీ పరిధిలోగల తొత్తడాంలో రూ.20 లక్షలతో తాగునీటి పథకానికి శంకుస్థాపనకు తనకు ఆహ్వానం ఇవ్వలేదంటూ సర్పంచి యడ్ల ఆదిలక్ష్మి వాపోయింది. గ్రామంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు కనీసం తనకు తెలియనివ్వడంలేదని ఆవేదన వ్యక్తంచేసింది. వైసిపి సర్పంచయితే ఆహ్వానం ఇవ్వరా అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, యడ్ల రామకృష్ణ, ఎన్. సత్యనారాయణరాజు, మహంతి జనార్ధరావు, సురేష్ పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే ఆదర్శ మహిళ : యుటిఎఫ్

ప్రజాశక్తి-డెంకాడ

సావిత్రిభాయి పూలే తన జీవితాంతం పేద ప్రజలు, మహిళా విద్యకు పాటుపడ్డారని ఆమె ఆదర్శ మహిళని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి.నిర్మల తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా డెంకాడ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూఢ నమ్మకం, మహిళలకు శిరోమండనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. సభలో మండల యుటిఎఫ్ నాయకులు శోభన్‌బాబు, మండల సహాధ్యక్షులు ఆర్.శశికళ, డెంకాడ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు సత్యవతి పాల్గొన్నారు.


డెంకాడలో సావిత్రిభాయి పూలే చిత్రపటం వద్ద నివాళర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు నిర్మల

సావిత్రిభాయి పూలే విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన

చీపురుపల్లి : పట్టణ పరిధిలో గల మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం సావిత్రిభాయి పూలే విగ్రహ నిర్మాణానికి ఎంపిపి రౌతు కాంతమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం తన అదృష్టమన్నారు. దేశంలో మొట్టమొదటిగా మహిళ ఉపాధ్యాయునిగా పనిచేసిన సావిత్రిబాయి పూలే నిమ్నవర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జె.మహలక్ష్మినాయుడు, ఉపాధ్యాయులు మంతిన సుశీల, ఆల్తి వెంకటమ్మ, ఎంవి భారతి, ఎ.పద్మలత, మజ్జి భారతి, విశ్రాంత అధ్యాపకులు నారు సింహాద్రినాయుడు, తెలుగుదేశం పట్టణ శాఖ అధ్యక్షులు రౌతు నారాయణరావు, ఉపాధ్యాయులు గంగుబల్లి సత్యనారాయణ, వలిరెడ్డి రవీంద్రనాయుడు, మీసాల అప్పలనాయుడు, డి.భూపతి, రౌతు రాము, జివి శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

నెల్లిమర్ల : మహిళా చైతన్యానికి సావిత్రిభాయి పూలే విశేష కృషి చేశారని ఐఎంఎస్ డిపో ఎక్సైజ్ ఎస్ఐ పి.చిన్నంనాయుడు తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని కొండవెలగాడ దళిత కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి చిన్నంనాయుడు పూలమాలలు వేసి నివాళర్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కారక్రమంలో హెచ్‌ఎం పతివాడ త్రినాద్, ఉపాధ్యాయులు ఆనందమూర్తి, ఎయిమ్స్ జిలా అధ్యక్షులు బి.రమణ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న వైసిపి నాయకులు

మృతుల కుటుంబాలకు వైసిపి పరామర్శ

ప్రజాశక్తి-చీపురుపల్లి

డిసెంబర్ 31 అర్ధరాత్రి జరిగిన సంఘటనలో మృతిచెందిన ఎలకల వెంకటేష్, ఎలకల ఈశ్వరరావు కుటుంబ సభ్యులను బుధవారం వైసిపి జిల్లా అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి మజ్జి శ్రీనివాసరావు పరామర్శించారు. గతనెల 31 అర్ధరాత్రి మండలంలోని మెట్టపల్లి నుండి చీపురుపల్లి బైక్‌పై వెళ్తుండగా జరిగిన సంఘటనలో వీరిద్దరూ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించిన వైసిపి నాయకులు, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటూ పరామర్శించిన వారిలో మండల వైసిపి అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఇప్పలి అనంతం, ఎంపిటిసి సభ్యులు చందక గురునాయుడు తదితరులు ఉన్నారు.

చెత్త కుండీలు పంపిణీ

ప్రజాశక్తి-మెరకముడిదాం

భూగర్భ శాఖ, గనుల శాఖ ఆధ్వర్యాన గర్భాం విశ్వశాంతి మైనింగ్‌లో చెత్త కుండీలను మైనింగ్ యజమాని శంకర్‌లాల్‌శర్మ పంపిణీ చేశారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా వీటిని బుధవారం అందజేశారు. గర్భాం పంచాయతీ ఈ చెత్త కుండీలను ఏర్పాటుచేసింది. కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి రాజు, తెలుగుదేశం నాయకులు తాడ్డి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-నెల్లిమర్ల

కొత్తపేట పంచాయతీ పరిధి సువ్వానిపేటలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి రోగుల నుండి స్పందన లభించింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో సిహెచ్‌సి వైద్యులు శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా రోగులకు సిహెచ్‌సి వైద్యులు అలేఖ్య పరీక్షించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 270 మందికి వైద్య సేవలు అందజేశారు. శిబిరానికి సమీప గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి అనేకమంది వచ్చి వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు ఎ.చంద్రశేఖర్‌రావు, డిఒటి బొమ్మాన రామారావు తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



వినతి అందజేస్తున్న సంఘం నాయకులు

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

విద్యుత్ శాఖ డిఇకి వినతి

ప్రజాశక్తి - బొబ్బిలిటౌన్

కాంట్రాక్ట్ కార్మికుల సర్వీసును రెగ్యులర్ చేయాలని ఆ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ జి.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం వారు ఆ శాఖ డిఇకి ఆ కార్యాలయం వద్ద వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎపి జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కింల్లో పని చేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని సూచించారు. మూడు నుంచి 15ఏళ్లు వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని తెలిపారు. విద్యార్హతతో సంబంధం లేకుండా అనుభవాన్ని, వయసును పరిగణలోకి తీసుకోవాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎం.సత్యనారాయణ, బి.ఉమ, ఎస్.త్రినాధ పాల్గొన్నారు.

తొలిరోజు భారీ బహిరంగ సభ

ప్రజాశక్తి - బొబ్బిలి

ఈ నెల తొమ్మిదో తేదీన పార్వతీపురంలో జరగనున్న సిపిఎం బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. రైల్వేస్టేషన్ వద్ద ప్రారంభమై ర్యాలీగా మార్కెట్ యార్డు వరకు ప్రదర్శన సాగుతుందని చెప్పారు. ఇందులో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్‌నర్సింగరావు, ఎం.కృష్ణమూర్తి, మాజీఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.సూర్యనారాయణ ప్రసంగిస్తారన్నారు. తర్వాత ప్రతినిధుల సభ జరుగుతుందని చెప్పారు. సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ఎస్ఐ డి.సాయికృష్ణ

ప్రజాశక్తి - సీతానగరం

విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ డి.సాయికృష్ణ అన్నారు. చెల్లంనాయుడువలస శ్రీనివాస పాల్‌టెక్నికల్, డైట్ కళాశాలల్లో బుధవారం మహిళా రక్షక్ కమిటీ ఆధ్వర్యాన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. తోటివిద్యార్థులను ర్యాగింగ్ పేరుతో హింసించరాదని హెచ్చరించారు. మహిళా రక్షక్ కమిటీ కన్వీనర్ టి.శారద మాట్లాడుతూ మహిళలు ఇబ్బంది పెడితే ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిశోర్, లెక్చరర్స్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ సాయికృష్ణ

నిలదీతలు.. నిరసనలు

సమస్యలపై అధికారులకు విన్నపాలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని బూర్జ, కృష్ణరాయపురం, సూరంపేట, గుచ్చిమిల్లో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ముందుగా బూర్జలో నెల రోజులుగా మంచినీరు కొరత ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులను ఇవ్వలేదని అధికారులను నిలదీశారు. దీంతో గందరగోళం ఏర్పడింది. కృష్ణరాయపురంలో భూమి సమస్యలపై తహశీల్దార్‌ను నిలదీశారు. రైతు రుణమాఫీ, అర్హులను పింఛన్లు మంజూరు కాలేదన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జి.రామచంద్రరావు, తహశీల్దార్ కె.అప్పలరాజు, ఎంపిడిఒ ఎన్.పార్వతీశం, ఎఒ ఎంయు నాయుడు, ఇఒపిఆర్‌డి ఎన్.పార్థసారథి, హౌసింగ్ డిఇ వర్మ పాల్గొన్నారు.

చంద్రన్న కానుకలు పంపిణీ

మండలంలోని కృష్ణరాయపురంలో ఎమ్మెల్యే బి.చిరంజీవులు చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి ద్వారా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని చెప్పారు. సిమెంట్ రోడ్లు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనం, తాగునీటి సమస్యపై ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.అప్పలనాయుడు, ఎంపిటిసి సభ్యులు జి.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కె.తిరుపతిరావు, కె.కిశోర్, టివిఎ నాయుడు, ఎస్.పాత్రుడు, ఆర్.నాగభూషణం, జి.అన్నంనాయుడు, ఆర్.వేణునాయుడు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమానికి పెద్దపీట

ప్రజాసంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి అన్నారు. 20, 25, 26 వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ పెంపుదల, రుణమాఫీ అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గణపతిరావు,కమిషనర్ హెచ్.శంకరరావు, వైస్‌ఛైర్మన్ సిహెచ్ రమేష్‌నాయుడు, కౌన్సిలర్లు పి.శ్రీనివాసరావు, ఎం.తిరుపతిరావు పాల్గొన్నారు.

పథకాలు వినియోగించుకోవాలి

రామభద్రపురం : ప్రభుత్వం చేపడుతున్న పథకాలు వినియోగించుకోవాలని ప్రత్యేకాధికారి కుస్బూ కొఠారి అన్నారు. దుప్పలపూడి, చిట్టిసీతారాంపురాల్లో జన్మభూమి నిర్వహించారు. ఇందులో ఆమె మాట్లాడుతూ వివిధ అంశాలను వివరించారు. గతేడాది అక్టోబర్‌లో వృద్ధాప్య పింఛన్లు ఇవ్వలేదని మాజీ సర్పంచ్ ఎస్.అప్పలనాయుడు ఫిర్యాదు చేశారు. తాగునీటి సమస్యపై పట్టించుకోవడంలేదని విమర్శించారు. తర్వాత ఎంపిపి ఎ.శ్రీరాములునాయుడు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్.సత్యవతి, ఇఒపిఆర్‌డి భాస్కరరావు, ఎఒ అనూరాధ పండా, అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి రసాభాస

పాచిపెంట : మండలంలోని మిర్తివలసలో జన్మభూమి రసాబాస అయ్యింది,. ఈ కార్యక్రమం గురించి జన్మభూమి కమిటీ సభ్యులకు ముందుగా తెలపలేదని పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కేరంగి పంచాయతీ నందేడువలస ఉరోడ్లు వేయాలని సర్పంచ్‌లు లచ్చయ్య, లచ్చుమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ ఎంవికెఎస్ రవికుమార్, ఎస్ఐ ఎ.సన్యాసినాయుడు సీమంతాలు జరిపారు. విశ్వనాథపురంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని 17 మంది వినతి అందజేశారు. దళిత కాలనీలో ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఐటిడిఎ ఎపిడి కె.సావిత్రి, ఎంపిడిఒ పిఎస్ శ్రీనివాసరావు, ఎఎంసి ఛైర్మన్ పి.ఈశ్వరరావు పాల్గొన్నారు.


సీమంతం చేస్తున్న అధికారులు

'అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు'

సాలూరు : అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని మాజీఎమ్మెల్యే ఆర్‌పి భంజ్‌దేవ్ చెప్పారు. పట్టణంలోని 4, 5, 6 వార్డుల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన తర్వాత ఎన్ని ఇబ్బందులెదురైనా సంక్షేమ పథకాలను ప్రభుత్వం కొనసాగిస్తోందని చెప్పారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. ఛైర్‌పర్సన్ విజయ కుమారి మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ ఎం.ఎం నాయుడు, టిపిఒ అమర్‌నాథ్, డిఇ సుధాకర్, కౌన్సిలర్లు ఎస్.కళ్యాణి, జి.నాగార్జున పాల్గొన్నారు.

నాలుగు గ్రామాల్లో సభలు

తెర్లాం : ఎంపిడిఒ భానుమూర్తి ఆధ్వర్యాన పూనివలస, కాగాంల్లో, తహశీల్దార్ రామస్వామి ఆధ్వర్యాన నెమలాం, పాములవలసల్లో జన్మభూమి సభలు నిర్వహించారు. తమ పంచాయతీలో నీటి సమస్యతో జ్వరాలు విజృంభిస్తున్నాయని పూనివలస సర్పంచ్ రెడ్డి చంద్రావతి వివరించారు. సిమెంట్ రోడ్లు, రేషన్ కార్డులు, చంద్రన్న కానులు ప్రజలకు పంపిణీ చేశారు.

ఉపాధి బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారు : సిపిఎం

బొబ్బిలి : ఉపాధి కూలీల బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారని సిపిఎం నాయకులు ఎం.బూర్జివలసలో నిర్వహించిన జన్మభూమిలో అధికారులను నిలదీశారు. కొత్తపెంట, ఎం.బూర్జివలస, పిరిడి, కొండదేవుపల్లిల్లో సభలు జరిగాయి. నాయకులు ఎస్.గోపాలం, అప్పల నాయుడు మాట్లాడుతూ గత బకాయిలు చెల్లించకపోగ, మళ్లీ కొత్తవి చేపడతామనడం ప్రజలను మభ్యపెట్టేం దుకేనా అని నిలదీశారు. గ్రోత్‌సెంటర్‌లోని కాలుష్యం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఉదయభాస్కర్, ఎంపిడిఒ ఆర్‌వి పద్మజ, తహశీల్దార్ సాయికుమార్ పాల్గొన్నారు.


నిలదీస్తున్న సిపిఎం నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

పథకాలను వినియోగించుకోవాలి

సాలూరురూరల్ : పార్టీలంతా ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని ఎంపిపి బి.ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోనిమరిపల్లి, అన్నంరాజువలసల్లో నిర్వహించిన సభల్లో ఆమె మాట్లాడారు. అర్హులకు విడతల వారీగా సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. మరిపల్లిలో ఎన్‌టిఆర్ గృహ నిర్మాణాల బిల్లులపై హౌసింగ్ అధికారులను ప్రజలు నిలదీశారు. ప్రభుత్వం నుంచి రాలేదని అందుకే ఆలస్యమైందని తెలిపారు. అనంతరం సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రానికి ఎంపిపితోపాటు ప్రత్యేకాధికారి ఎన్.లక్షుంనాయుడు, సర్పంచ్ జె.సీతారాం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శివరామప్ప, జిసిసి మేనేజర్ జి.నరసింహులు, ఎపిఒ లక్ష్మీపతిరాజు పాల్గొన్నారు.

సమస్యలపై నిలదీత

బలిజిపేట : మండలంలోని నాలుగు గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. నారాయణపురం, పలగరల్లో అధికారులను స్థానికులు పలు సమస్యలపై నిలదీశారు. పలగరలో వైసిపి నాయకులు ఎ.జోగారావు, ప్రజా సంఘాల నాయకులు వి.సత్యంనాయులు తదితరులు మాట్లాడుతూ పింఛన్లు మంజూరు, గృహాల లబ్ధిదారుల ఎంపిక, మరుగుదొడ్ల బిల్లులపై తహశీల్దార్ బివి లక్ష్మిని ప్రశ్నించారు. రాజకీయంగా పథకాలు అందుతున్నాయని తెలిపారు. నారాయణపురంలో ఎంపిపి పి.పార్వతి, జెడ్‌పిటిసి సభ్యులు ఎం.రాధలను స్థానిక సమస్యలపై విద్యా కమిటీ ఛైర్మన్ కె.పకీరునాయుడు నిలదీశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి దేవానంద, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమస్యలపై ప్రశ్నిస్తున్న వైసిపి నేత జోగారావు

యువతకు సంక్రాంతి పోటీలు

ప్రజాశక్తి - సాలూరు

పట్టణంలోని వెలమ యువతకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆ సంక్షేమ సంఘం ప్రతినిధి కె.రామ్మూర్తి చెప్పారు. ఈ నెల ఏడున ఉదయం మహిళలకు ముగ్గుల పోటీలు, యువకులకు 400 మీటర్ల పరుగుపందెం, స్లోసైకిల్ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. వెలమపేట సీతారామ కళ్యాణమండపం ఆవరణలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆ రోజు ఉదయం ముందుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు.

ఎంఇఒగా జగన్నాథం

ప్రజాశక్తి - తెర్లాం

స్థానిక ఎంఇఒగా కోట జగన్నాథం బాధ్యతలు చేపట్టారు. ఆయన గ్రేడ్-2 హెచ్‌ఎంగా పెరుమాళి జడ్‌పి హైస్కూల్‌లో పని చేస్తున్నారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరిస్తారు.

సమస్యల పరిష్కారానికే 'జన్మభూమి'



కురుపాంలో రేషన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్సీ విజయరామరాజు

ప్రజాశక్తి-కురుపాం

సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు తెలిపారు. బుధవారం మండలంలోని వబ్బంగిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జన్మభూమిలో వినతులు స్వీకరించి వాటిని దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. పేదల సంక్షేమమే తమ ధ్యేయమని తెలిపారు. కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం రేషన్ కార్డులను ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి పద్మజ, ఎంపిడిఒ పైడితల్లి, ఎఎంసి ఛైర్మన్ కె.రంజిత్‌కుమార్, టిడిపి కన్వీనర్ పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్నారని, వైసిపి నాయకులు, కార్యకర్తలు సభ జరుగుతున్న వేదికల వద్ద అనవసర రాద్ధాంతం చేస్తే ఊరుకునేది లేదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.శ్రీదేవి హెచ్చరించారు. పట్టణంలో బుధవారం వైకెఎం కాలనీలో జన్మభూమి-మాఊరు సభ ప్రారంభమైన వెంటనే వైసిపి నాయకులు, కార్యకర్తలు ఒక్కసారిగా సమస్యలు పరిష్కరించని సభలెందుకని నినాదాలు చేస్తూ సభా వేదికకు చేరుకున్నారు. ఛైర్‌పర్సన్, కౌన్సిల్ సభ్యులు, వైసిపి నాయకుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. సమస్యల పరిష్కారం చేస్తున్నామని, పట్టణాభివృద్ధికి పాటుపడుతున్నామని గడిచిన మూడున్నరేళ్లలో రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేశామని అన్నారు. జన్మభూమి సభలు జరగకుండా అడ్డుకోవడంతో ప్రజా సమస్యలు గుర్తించడం ఆగిపోతుందని దీంతో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందవని అన్నారు. దీనితో వైసిపి నాయకులు, కార్యకర్తలు సభా వేదిక నుండి వెళ్లిపోయారు. అనంతరం ఎమ్మెల్సీ జన్మభూమి కార్యక్రమానికి చేరుకొని సభనుద్దేంచి మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కార దిశగా జరుగుతుంటే ప్రతిపక్ష సభ్యులు సభలు జరగకుండా అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధక శక్తులుగా తయారవుతున్నారన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమాలను అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి కార్యక్రమ రాష్ట్ర పరిశీలకులు సాంబశివరావు, మున్సిపల్ కమీషనర్ ఎస్.శ్రీనివాసరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కె.వెంకటరావు, కౌన్సిలర్లు ఎమ్.సత్యనారాయణ, బి.సీతారాం, కె.వాసుదేవరావు, సిహెచ్ వెంకటరావు పాల్గొన్నారు.

డోకిశీల జన్మభూమి రసాభాస

పార్వతీపురం రూరల్ : మండలంలోని బుధవారం బుదురువాడ, డోకిశీల, తాళ్లబురిడి, గోచెక్కలలో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. డోకిశిలల పాల్గొన్న అధికారులు,నాయకులను స్థానికులు రేషన్ కార్డులు, పింఛన్ల విషయమై నిలదీయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడి సమావేశం అరగంటసేపు రసాభాసగా మారింది. అర్హులందరికీ కార్డులు మంజూరు చేస్తామని, రెవెన్యూ అధికారులు సర్పంచ్ బొమ్మి రమేష్‌కు మాట ఇవ్వడంతో అనంతరం సమావేశం సజావుగా సాగింది. బుదురువాడ పంచాయితీ డికెపట్నంలో ఎంపిపి హరిప్రియాధాత్రాజ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ అడారు సమస్యను జలవనరుల శాఖమంత్రి దేవినేని దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఆయన సంబంధిత అధికారులను సమగ్ర రిపోర్టుకు ఆదేశించారన్నారు. ఎస్సీ, ఎస్టీ,బిసి ధ్యేయంగా అమలు చేస్తున్న పలు పథకాలు విజయవంతంగా నడుస్తున్నాయని అన్నారు. పరిపాలనపై జన్మభూమి సభల ద్వారా ప్రజల ప్రజల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ గాయత్రిదేవి, ఎంపిడిఒ కె.కృష్ణారావు, తహశీల్దార్ అజురఫీజాన్, జెడ్‌పిటిసి జి.గౌరీశ్వరీ, సర్పంచ్‌లు గౌరజానకల్పన, మహాపాత్రుని రాజులు,బేదజయలక్ష్మి, బి.రమేష్, ఎంపిటిసి మడకలక్ష్మి నాయకులు బీబి కృష్ణమూర్తి,జి.వెంకటనాయుడు, మండల టిడిపి అధ్యక్షులు జి.రామ్మూర్తి పాల్గొన్నారు.



పార్వతీపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరంజీవులు



సినిమాను చిత్రీకరిస్తున్న యూనిట్ బృందం

నర్సిపురంలో సినిమా చిత్రీకరణ

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

మండలంలోని నర్సిపురంలో బుధవారం సినిమాకు సంబంధించిన చిత్రీకరణ జరగుతుండడంతో గ్రామం సందడిగా మారింది. గ్రామానికి చెందిన యువకుడు శివగణేష్ దర్శకత్వంలో హైదరాబాద్‌కు చెందిన యువన్ టూరింగ్ టాకీస్, సింహఫిల్మ్స్ కలసి నిర్మిస్తున్న సకలకళా వల్లభుడు అనే సినిమాకు యువ హీరో తనిష్కరెడ్డి హీరోగా నటిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు శివగణేష్ మాట్లాడుతూ తాను ఇదివరకు 33 ప్రేమకథలు అనే చిత్రానికి దర్శకత్వం వహించానన్నారు. ఆ చిత్రం సాధించిన విజయంతో నిర్మాతలు తనకు ఈ అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. మేఘ నాముక్తా అనే బెంగాల్ యువతి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు తెలిపారు. హీరో తనిష్క్ ఇటీవల విడుదలైన దర్పణం అనే సినిమాలో నటించినట్లు తెలిపారు. జబర్‌దస్త్ కామెడీ నటులు మురళితో పాటు, సీనియర్ నటులు జీవా, చిన్నా నటిస్తున్నారన్నారు. జనవరి 11వ వరకు పార్వతీపురం పరిసర ప్రాంతాలలో మొదటి షెడ్యూలు ఉంటుందని ఆ తరువాత మిగతా షెడ్యూల్స్ పూర్తి చేసుకుని చిత్రం విడుదల చేస్తామని తెలిపారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-పార్వతీపురం రూరల్

మండలంలోని కృష్ణపల్లిలో బుధవారం వృద్ధులకు దుప్పట్లను ఎమ్మెల్యే చిరంజీవులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది గ్రామంలో తన వంతు బాధ్యతగా దుప్పట్లను పంచుతున్నామన్నారు. 7 సంవత్సరాలుగా ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షులు బి.బలరాం, నాయకులు కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఇబ్బందికరంగా విద్యా బోధన'

ప్రజాశక్తి-పార్వతీపురం టౌన్

జన్మభూమి సభలకు హాజరైతే పాఠశాలలో విద్యా బోధనలు నిర్వహించలేమని మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ పట్టణంలో 18 మున్సిపల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 53 మంది ఉపాధ్యాయులలో 30 మంది ఉపాధ్యాయులు జన్మభూమి కార్యక్రమములో పాల్గొనాలని ఎంఇఒ ఆదేశాలు జారీ చేశారన్నారు. జన్మభూమి కార్యక్రమానికి మున్సిపల్ ఉన్నత , ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొనాలని ఉపాధ్యాయులను సభలకు పాల్గొనాలని ఆదేశించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, విద్యాశాఖాధికారులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

'ఉపాధి' పనులు ప్రారంభం

ప్రజాశక్తి-కురుపాం

ఉపాధిహామీ పథకం పనులను బుధవారం మండలంలోని మొండెంఖల్లులో సర్పంచి ఇంటికుప్పల గౌరీశంకర్‌రావు, జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు ఆర్‌కె నాయికో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల చెరువు వద్ద చేపడుతున్న ఉపాధి పనులను వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఎ శ్రీహరి, రైతులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం

ప్రజాశక్తి - పార్వతీపురం రూరల్

సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటాలు చేస్తామని ఏపిఎస్‌ఆర్‌టిసి ఎన్‌ఎంయు జోనల్ కార్యదర్శి శ్రీనివాసరాజు అన్నారు. బుధవారం స్థానిక ఆర్‌టీసి డిపో ఎదురుగా ఎన్‌ఎంయు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం కోరుతూ రీజియన్ పరిధిలోని 9 డిపోలలో ఈ నిరాహార దీక్షలు చేపడుతున్నామన్నారు. ఆర్‌టిసిలో కార్మికులు ఎదుర్కొంటున్న 25 సమస్యలపై పరిష్కారం కోరుతూ ఈ నిరాహార దీక్షలు చేపట్టామన్నారు. సమస్యలు ప్రధానంగా సిక్కు సెలవులపై జీతాలు కమీషన్లు ఇవ్వాలని, మహిళలకు నెలకు 3 రోజులు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని, సస్పెన్షన్‌కు గురైన డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని తదితర డిమాండ్లు పరిష్కారం కోరుతూ ఈ నిరహార దీక్షలను 3,4 తేదీలలో చేపట్టామన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కాకపోతే ఈనెల 9న రీజనల్ మేనేజరుకు సమ్మె నోటీసు ఇస్తూ దేశవ్యాప్తంగా సమ్మె చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్వతీపురం డిపో ఎన్‌ఎమ్‌యు అధ్యక్ష కార్యదర్శులు ఏఎస్‌టి బాబు, జేఎమ్ రావు, ఎస్‌ఎస్ రావు, పురుషోత్తం, ఏ.రమేష్, ఎస్‌విరావు, పిడి రావు, సిహెచ్ ఈశ్వరరావు, ఎస్ వి రమణ, పి.ఏ రావు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలే జీవితం ఆదర్శం

ప్రజాశక్తి- పార్వతీపురం

అట్టడుగు వర్గాలు, మహిళల కోసం ప్రత్యేకంగా మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటుచేసిన చదువుల తల్లి సావిత్రిభాయిపూలే జీవితాన్ని నేటి విద్యార్థినులు, మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సింహాచలం అన్నారు. బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఆ సంఘం ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే ఆ నాటి సామాజిక కట్టుబాట్లను ఎదిరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయిరాలిగా 1848లోనే బహుజనలకు పాఠశాలను ప్రారంభించిన సంఘ సంస్కర్తగా నిలిచారన్నారు. కులమత భేదాలకు అతీతంగా స్త్రీల విద్యావ్యాప్తికి ఎంతగానో కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా టీచర్లను అవార్డులతో సత్కరించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యుఒ జె.నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు బి.కిషోర్ పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పార్వతీపురం

విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో కార్మికులు డిఇ మసీలామణికి వినతి ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తుందన్నారు. దీర్ఘకాలికంగా కాంట్రాక్టు పద్ధతిలోనే పనిచేస్తున్నారని, వీరందరినీ సంస్థలోనికి విలీనం చేసి, నేరుగా జీతాలు చెల్లింపులు చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లింపులు చేయాలన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీ పోస్టులన్నీ కాంట్రాక్టు కార్మికులతో భర్తీ చేయించాలన్నారు. మీటరు రీడర్లు, బిల్ కలెక్టర్లకు పీసురేట్లు రద్దు చేసి, వేతనాన్ని ఇవ్వాలన్నారు. ప్రమాదవసాత్తూ కార్మికులు మృతి చెందితే రూ.20 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉపాది కల్పించాలన్నారు. దీనికి డిఇ స్పందిస్తూ ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి పంపుతామని హామీ ఇచ్చారు. ధర్నాలో విద్యుత్ కార్మికులు కె.సురేష్‌కుమార్, కె.రవి, సత్యనారాయణ, ఉమా, రాజేష్, జి.కృష్ణ పాల్గొన్నారు.



డిఇకి వినతి అందజేస్తున్న నాయకులు, కార్మికులు



జయంతి సభలో మాట్లాడుతున్న విజయగౌరి

ఆదర్శనీయులు సావిత్రిభాయి పూలే

యుటిఎఫ్, ఐద్వా నాయకులు

ప్రజాశక్తి - బొబ్బిలి టౌన్

భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి ఆదర్శనీయమని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, ఐద్వా రాష్ట్ర నాయకులు వి.ఇందిర అన్నారు. బుధవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఆధ్వర్యాన సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువులకు దూరంగా ఉంటే వారి కోసం పాఠశాలలు నెలకొల్పి బాలిక విద్యను ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ఆడ పిల్లల చదువులకు ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని అన్నారు. బాలికలకు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి జి.వెంకటనాయుడు, ఉపాధ్యాయులు రత్నం, జ్యోతి, శారద, భగవాన్, జగన్నాధనాయుడు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని జోగింపేట, కస్తూరిబా బాలికల పాఠశాలలో ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతిని నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల నాయకులు జి.గంగులు మాట్లాడుతూ భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి పూలేనన్నారు. ఆమె గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తని కొనియాడారు. బాలికల విద్య, సాంఘిక దురాచారాల నిర్మూలనకు ఆమె పోరాడారన్నారు. ఆర్థికంగా, సామాజిక వెనుక బడిన బాల బాలికలకు నాణ్యమైన విద్యను అందించే విధంగా ఆమె కృషి చేశారన్నారు. ఆమె ఆశయాలు, జీవితంలో ఆచరణలోనూ పెడితే సమాజానికి ఎంతో ఉపయోగ మన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఆర్.వరప్రసాద్, ఉపాధ్యాయులు గౌరి, లక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



కారు ఆపి చేపలు కొంటున్న ఎమ్మెల్యే పతివాడ

చేపలు కొన్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పూసపాటిరేగ

నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణ స్వామినాయుడు. బుధవారం మండలంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని ముగించుకొని ఆయన స్వగ్రామం చల్లవానితోట వెళ్తూ మార్గ మధ్యలో పూసపాటిరేగ మార్కెట్‌లో చేపలు కొనుగోలు చేసారు. మత్స్యకార మహిళలతో చేపలను బేరామాడారు. ఎమ్మెల్యే చేపలు కోసం వచ్చారని తెలుసుకున్న మత్స్యకారులంతా ఆయన కారు చుట్టూ గుమిగూడారు. జన్మభూమి సభ నుండి ఆయన వెనుక వస్తున్న అధికారులు ఆయన చేపలు కొనుక్కోవడం చూసి అవాక్కయ్యారు. చివరకు రూ.30కు చేపలు కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లారు. గతంలో కూడా ఆయన లాల్చీకి బత్తాయి ఊడిపోయిందంటూ టైలరింగ్ దుకాణంలోకి వెళ్లి కుట్టించుకున్న విషయం తెలిసిందే.

సిఎం పర్యటన ఏర్పాట్లు వేగవంతం

పండగ వాతావరణంలో 'జన్మభూమి - మా ఊరు

కలెక్టర్ వివేక్‌యాదవ్

ప్రజాశక్తి - బొబ్బిలి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను వేగవంతం చేసేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేయాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ అన్నిశాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అన్నిశాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఏ పనులు చేయాలో దిశా నిర్దేశం చేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు ఐటిడిఎ పిఒను ఇన్‌ఛార్జి అధికారిగా నియమించారు. ఈనెల 4వ తేదీ సాయంకాలానికి హెలీప్యాడ్ పనులు పూర్తిచేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. సభాప్రాంగణంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సభా వేదికకు ప్రక్కన సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు సూచనల మేరకు బారికేడింగ్ నిర్మించాలన్నారు. ఐదో తేదీన జన్మభూమి ప్రాధాన్యతా అంశాలు విద్యా వికాసం, కుటుంబం వికాసం-సమాజ వికాసంపై చర్చించాలన్నారు. సభా ప్రాంగణంలో వైద్య శిబిరం, పశు వైద్య శిబిరం, అభివృద్ధి, విద్యపై స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో కూచిపూడి నృత్యానికి ప్రాధాన్యత కల్పించాలన్నారు. పట్టణంలో మెరుగైన పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. సభాస్థలంలో తాగునీటి సదుపాయాలు కల్పించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం, మున్సిపల్ కమిషనర్‌లకు సూచించారు. ముఖ్యమంత్రి పర్యటలో రహదారులకిరువైపులా ఉన్న పొదలను తొలగించాలని చెప్పారు. భోజన సదుపాయాలు కల్పించాలని జెడ్‌పి సిఇఒకు సూచించారు. మహిళా సంఘాల నుంచి 10 వేల మంది, ఉపాధికూలీలు 10 వేల మంది, రైతులు 5 వేల మంది హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గత మూడేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై నివేదిక సిద్ధం చేయాలని సిపిఒను ఆదేశించారు. ఉపాధ్యాయులను విద్యార్థులను సభా ప్రాంగణంలోకి అనుమతించబోమని చెప్పారు. చంద్రన్న బాటలో సిసి రోడ్లు, గృహ నిర్మాణం, మినీ స్టేడియం నిర్మాణాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్; వేదికపై ఎస్‌పి జి.పాలరాజు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా ఎస్‌పి జి.పాలరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేస్తామన్నారు. హెలీప్యాడ్ వరకు ఎవరు వస్తారో ముందుగా నిర్ణయించాలని సూచించారు. వేదికపైకి వచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు జాబితాను ప్రోటోకాల్ ప్రకారం సిద్ధం చేయాలన్నారు. రామభద్రపురం, తెర్లాం, పార్వతీపురం ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఒకేచోట పార్కింగ్ ఏర్పాటు చేయాలనిచెప్పారు. పార్కింగ్ ప్రాంతం నుంచి సభాస్థలికి కాలినడకన వెళ్లాల్సి ఉంటుందని, అందరూ సహకరించాలని చెప్పారు. విధినిర్వహణలో ఉన్న సిబ్బందికి పాస్‌లు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఐటిడిఎ పిఒ డాక్టర్ జి.లక్ష్మీశ, డిఆర్‌ఒ ఆర్‌ఎస్ రాజ్‌కుమార్, ఆర్‌డిఒ సుదర్శనదొర, జెడ్‌పి సిఇఒ టి.వెంకటేశ్వరరావు, ఎఎస్‌పి దీపిక, డిఎస్‌పి సౌమ్యలత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎంఆర్ పిజి కళాశాల విద్యార్థుల ప్రతిభ

కంటోన్మెంట్ : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అంతర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవాలలో మహరాజా పిజి కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పెయింటింగ్, జానపద నృత్యం, తదితర విభాగాల్లో బహుమతులు సాధించినట్లు తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి రమణయ్య, ప్రముఖ సైకాలజిస్టు సూర్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

అంతర్జాతీయ క్రీడాకారులు తయారు కావాలి

సౌత్‌జోన్ అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఐదు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న 98 టీములు

ప్రజాశక్తి-డెంకాడ

ఆంధ్ర విశ్వవిద్యాలయం, రఘు ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న సౌత్‌జోన్ అంతర్‌విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలు బుధవారం ఉదయం దాకమర్రి రఘు ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడా పోటీలను ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు తయారు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా క్రీడల విధానాన్ని రూపొందించి అమలు చేస్తోందన్నారు. విశాఖలో అగనంపూడి వద్ద 150 ఎకరాల్లో సమీకృత క్రీడా ప్రాంగణాన్ని నిర్మిస్తుందని తెలిపారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు ప్రత్యేకంగా మార్కుల్లో వెయిటేజీ ఇచ్చే ఆలోచన ఉందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. రఘు కళాశాలలో చదువుతూ రంజీ జట్టులో స్థానం సాధించిన వై.పృధ్వీరాజుకు రూ. 20వేలు నగదు పురస్కారాన్ని కళాశాల యాజమాన్యం తరపున మంత్రి గంటా శ్రీనివాసరావు అందజేశారు. క్రీడా పాత్రికేయులు జి.నర్సింహరావు, ఉమా మహేశ్వరరావు లను సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు.ఎయు విసి నాగేశ్వరావు మాట్లాడుతూ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ రెండు ప్రతిష్టాత్మకమైన క్రీడాంశాల నిర్వహణ బాధ్యతను ఎయుకు అప్పగించిందన్నారు. దేశం గర్వించే విధంగా విద్యార్థులు ప్రగతి చూపాలని ఆకాంక్షించారు. జెన్‌టియు కాకినాడ విశ్వవిద్యాలయం ఉపకులపతి వి.వి.ఎస్ కుమార్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో సానుకూల ఆలోచనలతో విజయాన్ని చేరుకోవడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. ఎయు రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ 20ఏళ్ల తరువాత ఎయు సౌత్‌జోన్ బాలుర క్రికెట్ పోటీలకు ఆతిధ్యం ఇస్తుందన్నారు. విద్యార్థులు తమ ప్రతిభ, సామర్థ్యాలను చూపుతూ జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రయత్నించాలన్నారు. రఘు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జెఎన్‌టియు క్రికెట్ జట్టులో తమ కళాశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు, రంజీ జట్టులో ఇద్దరు విద్యార్థులు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. తమకు సౌత్‌జోన్ పోటీల నిర్వహణకు అవకాశం ఇచ్చిన ఎయు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యకక్రమాలు నిర్వహిస్తామని, క్రీడలకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఎయు క్రీడా విభాగాధిపతి ఎన్. విజయమోహన్ క్రీడా పోటీల నిర్వహణ విధానాన్ని వివరించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించే వేదికగా ఈ పోటీలు నిలుస్తాయన్నారు.





బెలూన్లు ఎగురవేసి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు; సభలో మాట్లాడుతున్న మంత్రి గంటా